తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
వరంగల్ - ఆదిలాబాద్
హన్మకొండ | జనగాం | ములుగు నిర్మల్ | మంచిర్యాల
ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి కొమురం భీం అసిఫాబాద్
మహబూబాబాద్
బుధవారం
17 సెప్టెంబర్ 2025
పేజీలు : 08
Follow :

# డిగ్రీ కళాశాల అతిథి అధ్యాపకుల ఆవేదన



- మూడు నెలలుగా వేతనాలు లేక ఇబ్బందులు

నిర్మల్ బ్యూరో, సెప్టెంబర్16,(జనంసాక్షి) ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అతిథి అధ్యాపకులు గత మూడు నెలలుగా వేతనాలు అందుకోలేక తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కుటుంబాలను పోషించుకోవడంలో ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్రంలో 1940 మంది అతిథి అధ్యాపకులుగా విధులు నిర్వహిస్తుండగా నిర్మల్ జిల్లాలో ముధోల్,ఖానాపూర్, నిర్మల్లో 37మంది విధులు నిర్వహిస్తున్నారు.ప్రభుత్వ అధ్యాపకులలాగే వీరు కూడా కళాశాలలో విద్యార్థులకు విద్య బొదిస్తున్నారు. కళాశాలలో అడ్మిషన్ల కొరకు ప్రయివేటు కళాశాల అధ్యాపకుల వలే ఇంటి ఇంటికీ తిరుగుతూ అడ్మిషన్లు చేస్తున్నారు. వీరికి పారితోషకం గంటల చొప్పున అందిస్తున్నారు.నెలలో 72 గంటలు పనిచేస్తే 28080 రూపాయల వేతనం అందుతుంది. ఆవేతనం కూడా నెల నెలా చెల్లించకపోవడంతో తీవ్ర ఆర్దిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అతిథి అధ్యాపకుల సమస్యలు పరిష్కరించి, 50000 వేల రూ.. పెంచుతామని, వేతనాలు క్రమం తప్పకుండా చెల్లిస్తామని హామీ ఇచ్చినప్పటికీ, ఆ హామీలు రెండు సంవత్సరాలు గడుస్తున్నా అమలుకాలేదని ఆరోపిస్తున్నారు. వేతనాలు లభించక చాలామంది అధ్యాపకులు అప్పుల పాలయి, ఇళ్ల అద్దెలు, విద్యుత్ బిల్లులు, పిల్లల చదువు ఖర్చులు భరించలేక పస్తులుంటున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దసరా పండుగ కైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం జోక్యం చేసుకొని మూడు నెలల బకాయిలు విడుదల చేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు. సమస్యలను పరిష్కరించని ఎడల రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేస్తామని హెచ్చరిస్తున్నారు. విద్యా రంగాన్ని కాపాడాలంటే ముందుగా మిగతా 11లో..

# సకల సదుపాయాలతో నాణ్యమైన విద్య

- విద్యా రంగ బలోపేతానికి ప్రభుత్వం చర్యలు
- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**జైపూర్ సెప్టెంబర్ 16 (జనంసాక్షి) :** విద్యారంగాన్ని బలోపేతం చేస్తూ అన్ని ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలలో విద్యార్థులకు సకల సదుపాయాలు కల్పించి నాణ్యమైన విద్య అందించే దిశగా ప్రభుత్వ చర్యలు తీసుకుంటుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం మంచిర్యాల జిల్లాలోని జైపూర్ మండల కేంద్రంలో గల కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి తరగతి గదులు, రిజిస్టర్లు, వంటశాల, సామాగ్రి భద్రపరచు గది, పరిసరాలను పరిశీలించారు. ప్రభుత్వ పాఠశాలలను సకల సదుపాయాలు కల్పించి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. విద్యార్థుల ఆరోగ్యం దృష్ట్యా మధ్యాహ్నం భోజనంలో మెనూ ప్రకారం పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించడం జరుగుతుందని, విద్యార్థులకు శుద్ధమైన త్రాగునీటిని అందించాలని తెలిపారు. విద్యార్థుల ఆరోగ్యం పట్ల పర్యవేక్షిస్తూ ఆరోగ్య సమస్యలు ఉన్నట్లయితే వెంటనే సమీప ఆసుపత్రికి తరలించి వైద్య సేవలు అందించాలని తెలిపారు. విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరయ్యేలా ఉపాధ్యాయులు పర్యవేక్షించాలని, విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో పాఠ్యాంశాలు బోధించాలని, తరగతిలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. మధ్యాహ్న భోజనం తయారీలో నాణ్యమైన నిత్యవసర సరుకులు, తాజా కూరగాయలను వినియోగించాలని, వంట సిబ్బంది



పరిశుభ్రత నిబంధనలు పాటించాలని తెలిపారు. వర్షాకాలం అయినందున సీజనల్ వ్యాధుల నియంత్రణలో భాగంగా వ్యక్తిగత పరిశుభ్రత పై విద్యార్థులకు అవగాహన కల్పించాలని తెలిపారు. పాఠశాల పరిసరాలలో పారిశుద్ధ నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని సిబ్బందికి సూచించారు. 10వ తరగతి విద్యార్థులకు పాఠ్యాంశాలు బోధించి ప్రశ్నలు అడిగి వారి అభ్యాసన సామర్థ్యాలను పరీక్షించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## గోదావరి ఉధృతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలి

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



**మంచిర్యాల సెప్టెంబర్ 16(జనంసాక్షి) :** ఎక్కువ ప్రాంతాల నుండి గోదావరి నదిలో నీరు చేరుతున్న దృష్ట్యా నీటి పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం మంచిర్యాల జిల్లా కేంద్రంలోని కాలేజ్ రోడ్డులో గల గోదావరి నది తీర ప్రాంతాన్ని మండల తహసిల్దార్ రఫతుల్లా తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ...ఎగువ ప్రాంతాలలో వర్షం కురుస్తున్నందున ప్రాజెక్టుల నుండి వరద నీరు గోదావరి నదిలోకి చేరుతుందని, ఈ నేపథ్యంలో నీటి పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని తెలిపారు. ఇందు కొరకు పోలీస్, మున్సిపల్ శాఖల నుండి సిబ్బందిని నియమించి గోదావరి నది తీర ప్రాంతంలో నీటి పరిస్థితిని పర్యవేక్షించేలా చర్యలు తీసుకోవాలని తహసిల్దార్ ను ఆదేశించారు. అనంతరం మంచిర్యాల పట్టణంలోని పాత మంచిర్యాల ప్రాంతంలో కొనసాగుతున్న ఇందిరా మహిళ భవన్ నిర్మాణ పనులను పరిశీలించారు. పనులు వేగవంతం చేసి త్వరగా పూర్తిచేసే విధంగా అధికారులు గుత్తేదారుల సమన్వయంతో చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# భూ సేకరణ కోసం రైతులు ఏవైనా అభ్యంతరాలుంటే తెలపాలి

- హనుమకొండ జిల్లా ఆర్డీవో రమేష్ రాథోడ్
- గౌరవెల్లి ప్రాజెక్ట్ కెనాల్ భూసేకరణ అవార్డు ఎంక్వయిరీ సమావేశం



**భీమదేవరపల్లి సెప్టెంబర్ 16 (జనంసాక్షి) :** భీమదేవరపల్లి మండలం తాహశీల్దార్ కార్యాలయంలో మంగళవారం గౌరవెల్లి ప్రాజెక్ట్కు సంబంధించిన కెనాల్ భూసేకరణపై అవార్డు ఎంక్వయిరీ రైతులతో సమావేశం నిర్వహించారు. ముత్తారం, ముస్తఫాపూర్,మల్లారం, గ్రామాల రైతులతో హనుమకొండ జిల్లా ఆర్డిఓ, ఇరిగేషన్ డి చైతన్య,మండల తాహశీల్దార్ రాజేష్,మూడు గ్రామాల రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా ఆర్డీవో రమేష్ రాథోడ్ మాట్లాడుతూ గౌరవెల్లి రిజర్వాయర్ నుంచి నీటిని మెయిన్ కెనాల్ ద్వారా గ్రామాలకు పంపిణీ చేయడానికి డిస్ట్రిబ్యూషన్ కెనాల్స్ నిర్మించాల్సి ఉంది. ఈ నిర్మాణానికి కావలసిన భూముల భూసేకరణపై రైతులకు ఏమైనా అభ్యంతరాలు ఉంటే, వెంటనే తెలియజేయాలి. రైతుల భూములు తీసుకున్న సందర్భంలో వారికి ఎటువంటి ఇబ్బందులు రాకుండా నేరుగా వారి బ్యాంక్ ఖాతాల్లోనే పరిహార రుసుములు జమ చేయబడతాయి. ఇందుకోసం పాస్‌బుక్, ఆధార్ కార్డు,బ్యాంక్ అకౌంట్ వివరాలు తప్పనిసరిగా సమర్పించాలి అని సూచించారు. భవిష్యత్తులో ఈ కాలువల వల్ల లభించే ప్రయోజనాలను రైతులకు వివరించారు. సాగు నీరు సమృద్ధిగా లభించడం వలన పంటలు పుష్కలంగా పండుతాయని, వ్యవసాయం మరింత అభివృద్ధి చెందుతుందని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఇరిగేషన్ డీఈ చైతన్య మాట్లాడుతూ గౌరవెల్లి కుడికాలువ డిస్ట్రిబ్యూటర్‌కి సంబంధించిన ఫైనల్ భూసేకరణ అవార్డు మొత్తం 62 ఎకరాలకు పూర్తయింది.ఇందులో 12 మేజర్ లెవెల్, 3 మైనర్ లెవెల్ భూసేకరణకు సంబంధించిన గ్రామసభలు ఇప్పటికే నిర్వహించబడ్డాయి మిగతా 11లో..



# పుట్ట మధుకర్ వ్యవహార శైలిని మార్చుకోవాలి

- మా నాయకులపై నోటికి వచ్చినట్లు మాట్లాడితే సహించం
- కాంగ్రెస్ పార్టీ నాయకుల హెచ్చరిక

**మహదేవపూర్ సెప్టెంబర్ 16 (జనంసాక్షి)** మహదేవపూర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మంగళవారం రోజున ప్రెస్ మీట్ ఏర్పాటుచేసి పాత్రికేయుల సమక్షంలో ఈ సందర్భముగా జిల్లా సంస్థ గ్రంథాలయ చైర్మన్ కోట రాజబాబు. సింగిల్ విండో చైర్మన్ చల్లా తిరుపతిరెడ్డి. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అక్బర్ ఖాన్. మాజీ సింగల్ విండో చైర్మన్ వామన్ రావు మాట్లాడుతూ. నిన్న కమాన్పూర్ మండలంలో పెంచికలపేట గ్రామంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ చేసి ప్రెస్ మీట్లో మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ మా నాయకులు స్వర్గీయ శ్రీపాదరావు వారి కుటుంబ సభ్యులైన మంత్రి శ్రీధర్ బాబు శీనుబాబుపై మాట్లాడినమాటలను తీవ్రంగా ఖండిస్తున్నామని ఖబర్దార్ ఇంకొకసారి ఇష్టము వచ్చినట్టు మాట్లాడితే చూస్తూ ఊరుకునే వారు ఎవరూ లేరని పుట్ట మధుకర్ నీవు వ్యవహారాశైలిని మార్చుకోవాలని విగ్రహాలతో రాజకీయంచేసిపబ్బం గడుపుకుని నీవు స్వర్గీయ శాసనసభ స్పీకర్ శ్రీపాదరావువారి కుటుంబ సభ్యులైన మంత్రి శ్రీధర్ బాబు. శీనుబాబు పై నోటికి వచ్చినట్లు మాట్లాడితే నిన్ను సహించేది లేదని నీకుతగిన గుణపాఠం చెప్పడం జరుగుతుందని. అన్నారంలో శ్రీపాదరావు చనిపోయిన ప్రదేశములో మిగతా 11లో..

## అంగన్వాడీ టీచర్లను ముందస్తు అరెస్టు చేసిన పర్వతగిరి పోలీసులు



**పర్వతగిరి సెప్టెంబర్ 15 (జనంసాక్షి):** పర్వతగిరి మండల కేంద్రంలోని అంగన్వాడి టీచర్ల ఆయాల ప్రధాన డిమాండ్లను సాధించాలని సంకల్పంతో మంత్రి కొండా సురేఖ కార్యాలయాన్ని ముట్టడించాలని అంగన్వాడి టీచర్ల రాష్ట్ర నాయకత్వం ఆదేశాల మేరకు పర్వతగిరి మండల కేంద్రం నుండి బయలుదేరిన అంగన్వాడి టీచర్లను పర్వతగిరి పోలీసులు మండల కేంద్రంలో ఆర్టీసీ బస్సులో సోమవారం ఉదయం అరెస్టు చేశారు. అంగన్వాడి వర్కర్ల హక్కుల సాధన కోసం తాము చేపట్టిన తమ హక్కుల కోసం ఎలాంటి అడ్డంకులు ఎదురైనా ఆపేది లేదని, తమ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు.

## బదిలీపై వచ్చిన తహసిల్దార్ సన్మానించిన బిజెపి నాయకులు



**సారంగాపూర్,సెప్టెంబర్16(జనంసాక్షి):** సారంగపూర్ మండల బిజెపి పార్టీ నాయకుల ఆధ్వర్యంలో నూతనంగా వచ్చిన ఎమ్మార్వో సంధ్యారాణి మేడంను మర్యాదపూర్వకంగా కలిసి సన్మానం చేయడం జరిగింది. మండలంలోని ప్రజల సమస్యలను అభివృద్ధి కార్యక్రమాలకు సహకరించాలని కోరారు,ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు కాల్వ నరేష్, చెన్న రాజేశ్వర్, వడ్డీ రాజేందర్, మంతెన గంగారెడ్డి, పాతని నరసయ్య, సాదు రామ్ రెడ్డి, పోతన్న, కరుణ సాగర్ రెడ్డి, సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పెండింగులో ఉన్న స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలి

- ఏబీవీపీ నగర కార్యదర్శి అజయ్

**చిట్యాల సెప్టెంబర్ 16 (జనంసాక్షి):** పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని ఏబీవీపీ నగర కార్యదర్శి అజయ్ అన్నారు. ఈ మేరకు మంగళవారం మండల కేంద్రంలో స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఏబీవీపీ నాయకులు ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. అనంతరం వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం రూ 8300 కోట్లు పెండింగ్లో ఉంటే రూ 600 కోట్లు విడుదల చేయడం సరికాదని తెలిపారు .ఎన్నికలప్పుడు విద్యార్థుల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ నెరవేర్చాలని, ప్రభుత్వం, ప్రైవేటు యాజమాన్యులు విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడుతూ, విద్యారంగాన్ని నిర్వీర్యం చేస్తున్నారని అన్నారు. పెండింగ్లో ఉన్న పూర్తిస్థాయి స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్మెంట్ పూర్తిస్థాయిలోవిడుదల చేసేవరకు ఏబీవీపీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డిగ్రీ, జూనియర్ కళాశాల అధ్యక్షులు సాయి చరణ్ ,నాగరాజు, శశివర్ధన్ ,కృష్ణ తదితర విద్యార్థులు పాల్గొన్నారు.




# సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

- వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్



**వరంగల్ ఈస్ట్, సెప్టెంబర్ 16 (జనంసాక్షి) :** నేడు ప్రపంచవ్యాప్తంగా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి అమాయకులను మోసం చేయడంలో సైబర్ క్రైమ్ ప్రధానమైందని దీనిని నివారించుటకు మనమందరం ముఖ్యంగా యువత అప్రమత్తంగా వ్యవహరించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ అన్నారు. మంగళవారం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల లో సైబర్ క్రైమ్ పై నిర్వహించిన అవగాహన సదస్సు కార్యక్రమానికి సిపి ముఖ్యఅతిథిగా హాజరైనారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో కేయూ రిజిస్టర్ ప్రొఫెసర్ వీ రామచంద్రం, సైబర్ క్రైమ్ ఏసిపికె గిరి కుమార్, వైస్ ప్రిన్సిపాల్ రెహ్మాన్ పాల్గొన్న కార్యక్రమంలో సిపి మాట్లాడుతూ సైబర్ నేరాలకు ఎవరు పాల్పడిన చట్ట ప్రకారం శిక్షించబడతారన్నారు. సైబర్ నేరాలు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ముఖ్యంగా ఇటీవల ఏఐ సాంకేతిక విధానం ఉపయోగించి సైబర్ నేరగాళ్లు అమాయకులను దోచుకుంటున్నారన్నారు. యువత అమాయకంగా ఎవరిని నమ్మడం గాని, డ్రగ్స్, గంజాయి లాంటి మత్తు పదార్థాలకు లోను కాకూడదని సిపి అన్నారు. ప్రొఫెసర్ రామచంద్రం మాట్లాడుతూ ఆపదలో ఉన్నామంటూ మనకు తెలిసిన ముఖాలు తగిలించుకొని సైబర్ నేరాలకు పాల్పడడం జరుగుతుందని యువత అటువంటి వాటిని ఎదుర్కొనే విధంగా అవగాహన కలిగి ఉండాలని ఆయన అన్నారు, సైబర్ నేరగాళ్లు మనకు తెలవకుండానే మన యొక్క ఆధార్ కార్డు, బ్యాంకు అకౌంట్ నెంబర్ తో అనుసంధానం చేసుకొని మనకు తెలవకుండా బ్యాంకులో ఉన్న డబ్బును దోసుకుంటున్నారని. మనకు తెలియని వారు, ఎవరైనా ఫోన్ చేసిన మెసేజ్ పెట్టిన, వెంటనే స్పందించవద్దని ఎవరైనా నేరాలకు పాల్పడితే శిక్షలు కఠినంగా ఉంటాయని. డ్రగ్స్, మత్తు పదార్థాలకు లోన్ కాకూడదని ప్రొజెక్టర్ ద్వారా సూచించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ జ్యోతి మాట్లాడుతూ మారిన ఆధునిక కాలంలో అత్యంత భయంకరమైన నేరాలు జరుగుతున్నాయని ఇందులో ముఖ్యమైనది సైబర్ క్రైమ్ చాలా ప్రమాదకరమైందని ముఖ్యంగా యువత దీనిపై అవగాహన కలిగి ఉండే విధంగా ఈ సదస్సును ఏర్పాటు చేశామని ఆమె పేర్కొన్నారు. కార్యక్రమంలో రెహమాన్, వరంగల్ ట్రాఫిక్ ఏసిపి సత్యనారాయణ, నార్కోటెక్ ఇన్స్పెక్టర్ సతీష్, కళాశాల అధ్యాపకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణిలో మితిమీరిన రాజకీయ జోక్యం

- ఏఐటీయూసీ జనరల్ సెక్రెటరీ కొరిమి రాజ్ కుమార్



**భూపాలపల్లి, సెప్టెంబర్ 16 (జనంసాక్షి):** భూపాలపల్లి ఏరియా కేటీకే 5 ఇంక్లైన్ లో గుర్తింపు సంఘం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో పిట్ సెక్రటరీ దోర్నాల తిరుపతి అధ్యక్షతన గేట్ మీటింగ్ ఏర్పాటు చేశారు . ఈ గేట్ మీటింగ్ కు సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ జనరల్ సెక్రటరీ కొరిమి రాజ్ కుమార్ విచ్చేసి.. మాట్లాడుతూ సింగరేణిలో రాజకీయ జోక్యం మితి మీరిందని, స్ట్రక్చర్ మీటింగ్ లో జరిగిన ఒప్పందాలకు సర్కులర్లు విడుదల చేయడంలో యాజమాన్యం జాప్యం చేస్తుందని, స్ట్రక్చర్ మీటింగ్లో ఒప్పుకున్న ఒప్పందాలకు సర్కులర్లు ఇవ్వకుండా జాప్యం చేస్తున్నందున 12వ తారీకు జరగవలసిన స్ట్రక్చర్ మీటింగ్ ను గుర్తింపు సంఘం బహిష్కరించిన సంగతి మీకు అందరికీ తెలుసు, సింగరేణిలో వచ్చిన లాభాలకు కార్మికుల వాటా 35 శాతం ఇవ్వాలని యాజమాన్యాన్ని డిమాండ్ చేస్తున్నాం, అలాగే కార్మికులకు మెడికల్ బోర్డు ఏర్పాటు చేసి పైరవీలకు తావు లేకుండా కార్మికులకు న్యాయం చేయాలని, అలాగే మారుపేర్ల ఉన్న కార్మికులకు వన్ టైం సెటిల్మెంట్ కింద రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వాలని, సొంత ఇంటి పథకం అతి త్వరలో అమలు చేయాలని, కార్మికులకు సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ హైదరాబాద్‌లో గుర్తింపు సంఘం కృషితో ఏర్పాటు జరుగుతుందని, కోల్ ఇండియా మాదిరిగా కార్మికులకు పెర్క్స్ మీద ఇన్కమ్ టాక్స్ రద్దు చేయాలని, యాజమాన్యాన్ని గుర్తింపు సంఘం డిమాండ్ చేసిన సంగతి మీ అందరికీ తెలుసు. కార్మికుల సంక్షేమం కోసం యాజమాన్యం మొండి చేయి చూపిస్తున్నందున ఈనెల 19వ తారీఖు సింగరేణిలో అన్ని జిఎమ్ ఆఫీసుల ముందు ధర్నాలు నిర్వహిస్తున్నందున కార్మికులందరూ అత్యధిక సంఖ్యలో పాల్గొని ధర్నాను విజయవంతం చేయాలని కార్మికులను కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ మాతంగి రామచందర్, అసిస్టెంట్ బ్రాంచి సెక్రటరీ ఎండి ఆసిఫ్ పాషా, రవికుమార్, టెక్నీషియన్ ఇంచార్జ్, పి నారాయణమూర్తి, రాజేందర్, కుమారస్వామి, నాగేంద్రబాబు, రాజేందర్, తిరుపతి రెడ్డి, ప్రకాష్, రాయ మల్లు, ఎస్ తిరుపతి, రమేష్, రామచందర్, ప్రవీణ్, శ్రీకాంత్ అఖిల్, చుక్కన, పిట్ కమిటీ మెంబర్స్, కార్యకర్తలు కార్మికులు పాల్గొన్నారు.

## సింగరేణి కార్మికున్ని పరామర్శించిన సిరికొండ

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** భూపాలపల్లి కేటీకే-6 ఇన్క్లైన్‌లో గని ప్రమాదంలో గాయపడి ప్రస్తుతం గచ్చిబౌలి ఒమెగా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కోల్ కట్టర్, సింగరేణి కార్మికుడు రాదండి మొండయ్యను, ఆయన కుటుంబ సభ్యులను సోమవారం సాయంత్రం మాజీ స్పీకర్, తెలంగాణ రాష్ట్ర శాసన మండలి ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనాచారి పరామర్శించారు. ఈ సందర్భంగా మధుసూదనాచారి కుటుంబసభ్యులకు నేనున్నానని ధైర్యం చెప్పి, సింగరేణి సీఎండి, ఒమేగా ఆసుపత్రి యాజమాన్యంతో మాట్లాడి రాదండి మొండయ్యకు అత్యాధునిక వైద్య సహాయం అందించి త్వరగా కోలుకునే విధంగా సహకరించాలని కోరారు. ఈ ఘటనపై తక్షణమే విచారణ జరిపి బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలని సిరికొండ మధుసూదనాచారి కోరారు.



## యూరియా పంపిణీలో విఫలం చెందిన వ్యవసాయ అధికారులు



**చింతలమానపల్లి సెప్టెంబర్ 16 (జనంసాక్షి):** మండల కేంద్రంలోని బాలాజీ అనుకోడ రైతు వేదికలు పంపిణీ చేస్తున్న యూరియా లో వ్యవసాయ అధికారులు మరియు రెవెన్యూ అధికారులు విఫలం అయ్యారని టిఆర్ఎస్ నాయకులు సాగర్ మంగళవారం రోజున బాలాజీ అనుకోడా రైతు వేదిక ముందు రైతులతో ధర్నా చేపట్టడం జరిగింది ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న యూరియా బస్తాలు నిజమైన రైతుకు ఇవ్వకుండా అధికారులు దళారులకు మరియు అధికారుల సన్నిహితులకు ఇస్తున్నారని అన్నారు ఇలాంటి సంఘటనలు ప్రభుత్వ అధికారులు చేయడం సరైన విధానం కాదని అన్నారు ఇకనైనా జిల్లా అధికారులు స్పందించి ఇచ్చేటువంటి యూరియా బస్తాలను రైతులకు అందే విధంగా చర్యలు చేపట్టాలని అన్నారు లేని యెడల ఇలాంటి ధర్నాలను రాస్తారోకో లను ఉధృతం చేస్తామని అన్నారు.

# విద్యార్థుల్లో అభ్యసన స్థాయిలు మెరుగ్గా ఉండేలా శ్రద్ధ తీసుకోవాలి

- హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్
- తెలంగాణ మోడల్ స్కూల్ ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



**వరంగల్ బ్యూరో, సెప్టెంబర్ 16 (జనంసాక్షి) :** విద్యార్థుల అభ్యసన స్థాయి తక్కువగా ఉందని, అభ్యసన స్థాయిని పెంచేందుకు ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఆదేశించారు. మంగళవారం హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలం గూడూరు లోని పీఎంశ్రీ తెలంగాణ మోడల్ స్కూల్ ను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. పాఠశాలలోని ఏడు, ఎనిమిది, పదో తరగతులను సందర్శించి విద్యార్థులను పలు ప్రశ్నలు అడిగి వారి అభ్యసన సామర్థ్యాన్ని పరీక్షించారు. పదో తరగతి విద్యార్థులను గణిత సబ్జెక్టుకు సంబంధించిన పలు అంశాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రి మిడ్జెన్ టెస్ట్ పరిశీలించారు. విద్యార్థుల ప్రవర్తన రీతి ఎలా ఉంటుందని కలెక్టర్ ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. డ్రగ్స్ సంబంధిత సమస్యలు ఏవైనా ఉన్నాయా అని ఆరా తీశారు. పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ నిర్వహిస్తున్నారని ఉపాధ్యాయులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ విద్యార్థులు అన్ని సబ్జెక్టుల్లో మెరుగ్గా ఉండేలా ఉపాధ్యాయులు తీర్చిదిద్దాలన్నారు. విద్యార్థుల్లో కమ్యూనికేషన్ స్కిల్స్ మెరుగ్గా ఉండాలన్నారు. విద్యార్థుల హాజరు శాతం పెరిగే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. పేరెంట్స్, టీచర్స్ మీటింగ్ నిర్వహించాలన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెంట జిల్లా విద్యాశాఖ అధికారి వాసంతి, ఎంఈఓ శ్రీధర్, తదితరులతోపాటు పాఠశాల ప్రిన్సిపల్ అనితా కుమారి, ఉపాధ్యాయులు ఉన్నారు.

# మహిళల ఆర్థిక అభివృద్ధికి ఇందిరా మహిళా డైరీ

- ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి



**పరకాల, సెప్టెంబర్ 16 (జనంసాక్షి):** మహిళల ఆర్థిక అభివృద్ధి కొరకు ఏర్పాటు చేసిందే పరకాల ఇందిరా మహిళా డైరీ అని శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు.మంగళవారం పరకాల పట్టణం కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో పరకాల ఇందిరా మహిళా డైరీ దామెర, ఆత్మకూరు, నడికుడా, పరకాల మండలాల గ్రామ,ప్రాదేశిక స్థాయి పాల ఉత్పత్తిదారుల సహకార సంఘాలకు అవగాహన, సన్నాహక సమావేశంలో ముఖ్యఅతిథిగా పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ డైరీ ఆవశ్యకత, నిర్మాణం, యజమాని బాధ్యతలు, పాల ఉత్పత్తి,మార్కెటింగ్ పై అవగాహన కల్పించడమే కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం అన్నారు. ప్రాథమిక సొసైటీలోనూ డైరీ పట్ల అవగాహన ఉండాలని తెలిపారు. పరకాల డైరీ ఏర్పాటుకు రాష్ట్ర, యంత్రాంగ కృషి ఎంతో ఉందన్నారు. నన్ను ఎమ్మెల్యేగా గెలిపించిన ఆడబిడ్డల రుణం తీర్చుకునేందుకు ఈ డైరీ ఏర్పాటు చేస్తున్నామన్నారు.ప్రభుత్వ సహకారంతో అధికారుల కృషితో, రాజకీయాలకు అతీతంగా పరకాల డైరీనీ అభివృద్ధి చేసుకుందాం అని,ప్రతి మహిళ పారిశ్రామికవేత్తగా తీర్చిదిద్దాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని తెలిపారు.మహిళల ఆర్థిక అభివృద్ధికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని, మహిళా సంఘాలు ఆర్థికంగా బలపడాలంటే పాడి పరిశ్రమలు అభివృద్ధి చేసుకోవాలన్నారు.ఇది కేవలం ఒక ఆర్థికపరమైన వ్యాపారం మాత్రమే కామహిళల ఆర్థిక అభివృద్ధికి ఇందిరా మహిళా డైరీదు, ప్రజల జీవితాల్లో వెలుగు నింపే మహా యజ్ఞం అని, ఈ యజ్ఞంలో పరకాల నియోజకవర్గం ప్రజలందరూ భాగస్వాములు కావాలని కోరారు.సమాజానికి ఆరోగ్యపరమైన జీవితాన్ని అందించడమే పరకాల ఇందిరా మహిళా డైరీ ఒక్క ముఖ్య ఉద్దేశం అన్నారు.

# రావణ దహనాన్ని అడ్డుకుంటాం

– ఉమ్మడి దళిత సంఘాల ఐక్య వేదిక

**బెల్లంపల్లి, సెప్టెంబర్ 16, (జనంసాక్షి):** దసరా పండగ రోజున రావణ దహనాన్ని అడ్డుకుంటామని ఉమ్మడి దళిత సంఘాల ఐక్యవేదిక నాయకులు పిలుపునిచ్చారు. మంగళవారం బెల్లంపల్లి పట్టణంలోని Sc కమ్యూనిటి హాల్లో ఉమ్మడి దళిత సంఘాల ఐక్యవేదిక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో దళిత సంఘాన్ని బలోపేతం చేయడంలో భాగంగా సలహాలు సూచనలు స్వీకరించారు. మెజారిటీ సభ్యుల సూచనల మేరకు విజయదశమి రోజు న బెల్లంపల్లి పట్టణంలోని తిలక్ స్టేడియంలో రావణాసురుని దహనం పేరుతో రాజకీయాలు చేస్తున్న బిజెపి, ఆర్ఎస్ఎస్ హిందు ఉత్సవ కమిటీ, వాటి అనుబంధ సంస్థలు చాలామంది వ్యాపారుల దగ్గర, రాజకీయ నాయకుల దగ్గర, డబ్బులు వసూలు చేసి రావణాసురున్నీ కాల్చడం ఒక ఆటలాగా నీచమైన సాంస్కృతికి తెరలేపుతూ దళితుల మనోభావాలు దెబ్బ తీసేలా రావణాసురున్నీ కాల్చి ఆనందం పొందడం మేము వ్యతిరేకిస్తున్నామన్నారు. ఒకవేళ రావ ణాసురుని దహనం ఆపకపోతే ప్రతి దళిత కుటుంబం నుండి ఇంటికి ఒకరు తిలక్ స్టేడియం దగ్గరకు వచ్చి అడ్డుకుంటామని హెచ్చరించారు. అధికారులు రావణాసురుని దహనం కార్యక్ర మానికి ఎలాంటి అనుమతులు ఇవ్వవద్దని కోరారు. ఈకార్యక్రమంలో దళిత సంఘాల అధ్యక్షు లు చిలుక రాజనర్సు, కుంభాల రాజేష్, ప్రధాన కార్యదర్శి రత్నం ఐలయ్య, కోశాధికారి గొడి సెల శ్రీహరి, ఉపాధ్యక్షులు కుష్ణపెల్లి రాజలింగు, గంగారపు రమేష్, పొట్ట శేఖర్, గోగర్ల శేఖ ర్, గౌరవ సభ్యులు బత్తుల రాజలింగు, సబ్బని రాజనర్సు, కాసర్ల యాదగిరి, అంగూరి సుభా ష్, జంజర్ల రవిరాజ్, కారెంగుల మల్లేష్, కాంపెల్లి సతీష్, గద్దల కుమార్, దాసరి సతీష్, ఏలు క ఆకాష్, బట్టల రమేష్, ఉండ్రాల్ల రవి, అంగూరి విజయ్, నంది కొమురయ్య, పాల్గొన్నారు.



# ప్రభుత్వ పాఠశాలలో యూరియా కోసం రైతుల బారులు...!



**చెన్నారావుపేట, సెప్టెంబర్ 16 (జనంసాక్షి):** ప్రభుత్వ పాఠశాలలో యూరియా బస్తాల కోసం రైతులు బారులు తీరి నిలబడిన సంఘటన మండలంలోని లింగాపురం గ్రామంలో మంగళవారం వెలుగులోకి వచ్చింది. గ్రామంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో మంగళవారం యూరియా బస్తాలు ఇస్తున్నారని తెలవడంతో చుట్టుప్రక్కల గ్రామాల రైతులు తెల్లవారుజామునే పెద్ద ఎత్తున పాఠశాల వద్దకు చేరుకుని బారులు తీరి నిలబడ్డారు. దీంతో గురిజాల సొసైటీ నిర్వాహకులు పోలీసు పహార మధ్య యూరియా బస్తాలను రైతులకు పంపిణీ చేశారు. క్యూ లైన్ లో నిలబడ్డ కూడా యూరియా బస్తాలు దొరకని రైతులు నిరాశతో వెనుతిరిగి వెళ్లిపోయారు. సరిపడా యూరియా బస్తాలను తెప్పించి అందించాలని రైతులు కోరుతున్నారు.



# షూటింగ్ బాల్‌లో రాష్ట్ర స్థాయికి ఎంపికైన క్రీడాకారులు



**స్టేషన్ ఘన్పూర్, సెప్టెంబర్ 16 (జనంసాక్షి) :** స్టేషన్ ఘనపూర్ పట్టణకేంద్రంలోని శ్రీవాణి గురుకులం లో ఆదివారం జరిగిన జిల్లా స్థాయి షూటింగ్ బాల్ క్రీడలో మంచి ప్రతిభ కనబరచిన చిల్పూర్ మండలం రాజవరం జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థు లు సన్నీ, సింధు, స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ కేంద్రంలోని హెలీ క్రాస్ విద్యార్థి యాట ఆనంద్ రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారని షూటింగ్ బాల్ జిల్లా ప్రధాన కార్యదర్శి అన్నెపు కుమార్ తెలిపారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రస్థాయికి ఎంపికైన క్రీడాకా రులు ఈనెల 22, 23, 24 తేదీలలో మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండలకేంద్రంలో జరిగే రాష్ట్రస్థాయి షూటింగ్ బాల్ క్రీడలో పాల్గొంటారని తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్రస్థాయికి ఎన్నికైన క్రీడాకారులకు ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, షూటింగ్ బాల్ కమిటీ సభ్యులు అభినందనలు తెలిపారు.

# ఘనంగా అష్టదళ పాద పద్మారాధన పూజ



**స్టేషన్ ఘన్పూర్, సెప్టెంబర్ 16 (జనంసాక్షి) :** చిల్పూర్ మండల కేంద్రంలో చిల్పూర్ గుట్ట శ్రీ బుగులు వెంకటేశ్వర స్వామి దేవస్థానం లో మంగళవారం పుర స్కరించుకొని కార్యనిర్వాహణాధికారి బి లక్ష్మీ ప్రసన్న ఆధ్వర్యంలో శ్రీ స్వామివారికి అష్టదళ పాద పద్మారాధ న పూజ బంగారు పద్మాలతో అంగరంగ వైభవంగా అర్చకులు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి దేవాలయ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు- కిరణ్మయి దంపతులు 516 రూపాయలు చెల్లించి అష్ట దళ పాద పద్మారాధన సేవలో పాల్గొని పూజ జరిపిం చుకున్నారు. వివిధ గ్రామాల నుండి,పట్టణాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శిం చుకుని తీర్థ ప్రసాదములు స్వీకరించినారు. ఈ కార్యక్ర మంలో ఆలయ కమిటీ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు, సూపరింటెంట్ వెంకటయ్య, ప్రధాన అర్చకుడు బి రవీందర్ శర్మ, అర్చకులు సౌమిత్రి రంగాచార్యులు, కృష్ణమాచార్యులు రికార్డు అసిస్టెంట్ వీరన్న, ఆలయ సిబ్బంది విశాల్, రాజశేఖర్,మహేష్, కృష్ణ ఆలయ ధర్మకర్తలమండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయిలో కాసిపేట మోడల్ స్కూల్ విద్యార్థి ప్రతిభ



**కాసిపేట సెప్టెంబర్ 16 (జనంసాక్షి):** కాసిపేట మండలంలోని తెలంగాణ మోడల్ స్కూల్‌కి చెందిన 8వ తరగతి విద్యార్థి జక్కుల అశ్విన్ రాష్ట్ర స్థాయి బాల్ బ్యాడ్మింటన్ చాంపియన్షిప్ పో టీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. జనగామ జిల్లాలోని కూనూర్ యందు నిర్వహించిన రాష్ట్ర స్థాయి పోటీల్లో అండర్-14 విభాగంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు ప్రాతినిధ్యం వహించి రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచి నట్టు ప్రిన్సిపల్ అబ్దుల్ కలీల్ తెలిపారు. అదేవిధంగా (సోమవారం) పాఠశాల క్రీడా సమాఖ్య ఎస్‌జిఎఫ్ ఆధ్వర్యంలో బెల్లంపల్లి లోని సోషల్ వెల్ఫేర్ పాఠశాలలో నిర్వహించిన అండర్-19 వాలిబాల్ పోటీల్లో పాఠశాలకు చెందిన ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం విద్యార్థి బి. సాయినాథ్ ఉత్తమ ప్రతిభ కనబర్చి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా క్రీడల్లో సత్తాచాటిన విద్యార్థులు జక్కుల అశ్విన్, బి.సాయినాథ్‌లను ప్రిన్సిపాల్ అబ్దుల్ ఖలీల్, వ్యాయమ ఉపాధ్యాయుడు పాఠశాల సిబ్బంది అభినందించారు.

## గ్రామపంచాయతీలకు నిధులు మంజూరు చెయ్యాలి



**మల్హర్, సెప్టెంబర్ 16 (జనంసాక్షి):** బతుకమ్మ,దసరా పండుగల నిర్వ హణకు గ్రామ పంచా యతీలకు నిధుల మంజూరి చేయాలని మండల ంలోని పంచాయతీ కార్యదర్శుల గౌరవ అధ్యక్షులు సిహెచ్ మల్లికార్జున్ రెడ్డి, అధ్యక్షులు చెలకల రాజు యాదవ్, ప్రదాన కార్యదర్శి ప్రవీణ్ రాజ్ ల ఆధ్వర్యంలో ఇంచార్జ్ ఎంపిడిఓ శ్రీరామమూర్తి కి మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామాల్లో పనిచేస్తున్న ఎంపిడబ్యూ సిబ్బందికి గత రెండు నెలలుగా వేతనాలు అందకపో వడంతో వారు ఆర్థికపరమైన ఇబ్బందులతో పాటు, సానిటేషన్ పనులు కూడా చేయమని చెబుతున్నట్లు పేర్కొన్నారు. ఉన్నతాధికారులు ఈ సమస్యను పరి ష్కరించాలని కోరారు. గ్రామపంచాయతీలో నిధుల కొరత ఉన్నందున తాడిచెర్ల ఏఎమ్మార్ కంపెనీ లిమిటెడ్ వారి సియస్ ఆర్ నిధుల నుండి ప్రస్తుత పండుగ అవసరాలకు సంబంధించి మం డలంలోని అన్ని గ్రామ పంచాయతీలకు విద్యుత్తు ఎల్ఈడీ లైట్లు, సమ కూర్చాలని ఎంపిడిఓకు లిఖిత వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్ర మంలో పంచాయతీ కార్యదర్శులు పంచాయతీ కార్యదర్శుల వైస్ ప్రెసి డెంట్ శివ ప్రసాద్, కార్యదర్శులు రజిత, సతీష్, భాస్కర్ రెడ్డి, స్వామి తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ప్రభుత్వం అధికారికంగా ప్రకటించాలి

- బిజెపి నాయకులు రావుల రామ్ నాథ్



**నిర్మల్ రూరల్,సెప్టెంబర్ 16 (జనంసాక్షి):** తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ప్రభుత్వం అధికారికంగా ప్రకటించాలని జిల్లా బిజెపి సీనియర్ నాయకులు రావుల రామ్ నాథ్ తెలిపారు.మంగళవారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తెలంగాణ విమోచన దినోత్సవ పోస్టర్లను బిజెపి నాయకులతో కలిసి ఆవిష్కరించారు.అనంతరం రామ్ నాథ్ మాట్లాడుతూ ప్రభుత్వాలు ఎన్ని మారిన తెలంగాణలో తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించకపోవడం దురదృష్టకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం బిజెపి పార్టీ ఆధ్వర్యంలో బూత్ స్థాయిలో జెండాలు ఎగురవేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు మెడిస మ్మరాజు, సాదం అరవింద్,ముత్యంరెడ్డి గణేష్,రాచకొండ సాగర్ పాల్గొన్నారు.

## సల్వల వాగు ప్రాజెక్ట్ కాల్వ నిర్మాణానికి నిధులు కేటాయించాలి

**కాసిపేట సెప్టెంబర్ 16 (జనంసాక్షి):** కాసిపేట మండలంలోని కోమటిచేను సల్వల వాగు ప్రాజెక్ట్ నిర్మాణన్ని చెప్పట్టిన సరైన కాల్వల నిర్మాణం లేక పంటల సాగుకు నీరు అందడం లేదని బీఆర్ఎస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రమటెంకి వాసు దేవ్ అన్నారు. కాల్వల నిర్మాణానికి నిధులను కేటాయించాలని కోరుతూ రాష్ట్ర సచివాలయంలో నీటి పారుదల శాఖ కార్యా లయంలో సంబంధిత అధికారికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ నిర్మాణం ద్వారా రెండు వేల ఎకరాలకు సాగు నీరు అందుతుందని వివరించారు. ఏస్సీ, ఎస్ టి రైతులకు మేలు జరుగుతుందని చెప్పారు.



# నూతన బొగ్గు గనులను ప్రారంభించాలి

- ఏఐటీయూసీ కేంద్ర ఉపాధ్యక్షుడు మిట్టపల్లి వెంకట్ స్వామి



**బెల్లంపల్లి, సెప్టెంబర్ 16, (జనంసాక్షి):** సింగరేణి సంస్థ నూతన బొగ్గు గనులు ఏర్పాటు చేసి ఉపాధి అవకాశాలు కల్పించాలని ఏఐటీయూసీ కేంద్ర ఉపాధ్యక్షుడు మిట్టపల్లి వెంకటస్వామి డిమాండ్ చేశారు. మంగళవారం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలల్లో భాగంగా బెల్లంపల్లి పట్టణంలోని స్టేషన్లో గల జెండాను పట్టణ కార్యదర్శి ఆడెపు రాజమౌళి, శాంతిఖని గనిలో జెండాను ఆ శాఖ సీనియర్ కామ్రేడ్ పులిపాక స్వామి దాసు అరుణ పతాకాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న రాష్ట్ర కంట్రోల్ కమిషన్ కార్యదర్శి మిట్టపల్లి వెంకట్ స్వామి మాట్లాడుతూ రాబోయే కాలంలో కమ్యూనిస్టు పార్టీ ప్రజాసంఘాల నాయకత్వంలో పోరాటాలకు పీడిత ప్రజలు సంసిద్ధం కావాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో 1942 మే ఒకటో తారీకు పురుడు పోసుకున్న సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ 130 సంవత్సరాల చరిత్రలో సింగరేణి సంస్థ తెలంగాణకు సిరుల బంగారంగా కొనసాగుతున్నదని అన్నారు. సంస్థ సీఎండీ చేసిన ప్రకటన కార్మికులను ఆందోళనకు గురి చేస్తుందని అన్నారు. సింగరేణి మనుగడ ప్రశ్నార్థకమవుతుందని, బెల్లంపల్లి, మందమరి, ఆర్జిత్రీ నిర్వీర్యం అవుతాయని, వాటిని ఎత్తివేస్తాం అని ప్రకటించడాన్ని సిపిఐ పార్టీగా, సింగరేణి కాలేరేస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీగా మేము దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. 68డీప్ బోయపల్లె షాప్ట్ బ్లాక్ 1, క్రాస్ ఇంక్లైన్ 24 డీప్ షాప్ట్ బ్లాక్ 2, ఎంపీ 2 షాప్ట్ బ్లాక్ 3, నంబర్ టు ఇంక్లైన్ 65 డీప్, 85 డీప్, షాప్ట్ బ్లాక్ 4, శాంతిఖని గని టు సాఫ్ట్ బ్లాక్ 5, మొత్తంగా అందులోంచి ఒక 50% ఏ కోల్ తీయడం జరిగిందని, ఇంకో 50% కోల్ అలాగే మిగిలిపోయి ఉందని, మొత్తంగా 1200 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి ఇక్కడ ఉందని అన్నారు. 1996లో సుప్రీంకోర్టు పెద్ద పట్టణాలను నిర్వీర్యం చేయొద్దు, ఓసీలు చేయకూడదని తీర్పునిచ్చిందని, సింగరేణి యాజమాన్యం, రాష్ట్ర ప్రభుత్వం కొత్త బొగ్గు బావులను ప్రారంభించి స్థానికులకు మళ్లీ ఉద్యోగ అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర సమితి సభ్యురాలు బొల్లంపూర్ణిమ మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో ఆనాటి అమరులు, వారి త్యాగాల వల్లనే ఈరోజు మనం స్వేచ్ఛ జీవితం కొనసాగిస్తున్నామని, నిరంకుశ నైజాం పాలనకు వ్యతిరేకంగా పోరాటం చేసి తెలంగాణను విముక్తి చేసింది కేవలం కమ్యూనిస్టు పార్టీ మాత్రమే అని అన్నారు. జిల్లా కార్యవర్గ సభ్యుడు చిప్ప నరసయ్య మాట్లాడుతూ ఈనెల 11 నుంచి 17 వరకు జరిగే తెలంగాణ రైతంగ సాయుధ పోరాటంలో భాగంగా ఈనెల 17వ తారీఖున హైదరాబాదులో రావినారాయణరెడ్డి భవన్ లో ముగింపు సభలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. బెల్లంపల్లి పట్టణ సహాయ కార్యదర్శి బొల్లం తిలక్ అంబేద్కర్ మాట్లాడుతూ ఆనాటి తెలంగాణ రైతన్న సాయుధ పోరాట అమరుల ఆశయాలను నేటి తరం కమ్యూనిస్టులు, సామాజిక ఉద్యమకారులు స్ఫూర్తిదాయకంగా తీసుకొని పోరాటాల నిర్మాణంలో ముందు వరుసలో ఉండాలన్నారు. ఈకార్యక్రమంలో బెల్లంపల్లి మండల కార్యదర్శి బొంతల లక్ష్మీనారాయణ, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు కొంకుల రాజేష్, బికేఎంయు జాతీయ కౌన్సిల్ సభ్యులు అక్కెపల్లి బాపు, జిల్లా కార్యదర్శి గుండా చంద్రమాణిక్యం, డిహెచ్పిఎస్ జిల్లా అధ్యక్షులు డిఆర్ శ్రీధర్, ఏఐకేఎస్ జిల్లా అధ్యక్షులు మేకల రాజేశం, ఎన్ఎఫ్ఐడబ్ల్యు జిల్లా అధ్యక్షుడు బొల్లం సోని, మహిళా సమైక్య సీనియర్ నాయకురాలు గుండా సరోజ, జిల్లా కౌన్సిల్ సభ్యులు రత్నం రాజం, పట్టణ కౌన్సిల్ సభ్యులు బొంకూరి రాంచందర్, బియ్యాల ఉపేందర్, బియ్యాల భవాని, నాయకులు మహేందర్ రెడ్డి, పాల్గొన్నారు.

# సిపిఎం బహిరంగ సభను జయప్రదం చేయండి

**స్టేషన్ ఘన్పూర్, సెప్టెంబర్ 16 (జనంసాక్షి) :** నేడు సెప్టెంబర్ 17న జనగామ జిల్లా కేంద్రంలో జరిగే సిపిఎం బహిరంగ సభను జయప్రదం చేయాలని రైతాంగ పోరాటంపై బిజెపి అసత్య ప్రచారాలను నమ్మ వద్దని సిపిఎం మండల కార్యదర్శి మునిగెల రమేష్ అన్నారు. స్టేషన్ ఘన్పూర్ పట్టణ కేంద్రంలో సిపిఎం పార్టీ కార్యాలయంలో ఈరోజు జరిగిన సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి మునిగెల రమేష్ హాజరై మాట్లాడుతూ నేడు జనగామ జిల్లా కేంద్రం చౌరస్తాలో ఉదయం 11గంటలకు సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యం లో వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వార్షికోత్సవాల ముగింపు సందర్భంగా బహిరంగసభ జరుగు తుందని అన్నారు. బహిరంగ సభకు ముఖ్య అతిథిగా సిపిఎం పార్టీ అఖిల భారత కార్యదర్శి మాజీ ఎంపీ ఎంఎ బేబీ హాజరవుతారన్నారు. ఈ సభకు మండల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాల ని కోరారు. బిజెపి చరిత్రను వక్రీకరిస్తుందని బిజెపి అసత్య ప్రచారాలను ప్రజలు నమ్మవద్దని అన్నారు. బహిరంగ సభకు అన్ని వర్గాల ప్రజలు హాజరుకావాల ని కోరారు. ఈ




కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యుడు కొడెపాక యకయ్య, మండల కమిటీ సభ్యులు చిలు ముల్ల భాస్కర్, బుశెట్టి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# జాపతి అభిలాష్ జ్ఞాపకార్థం సాయి భోజన్

**బెల్లంపల్లి, సెప్టెంబర్ 16, (జనంసాక్షి):** బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో మంగళవారం సనాతన ధర్మ బాయిజమ్మ సాయి భక్తి ప్రచార ధార్మిక సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో కీర్తిశేషులు జాపతి అభిలాష్ జ్ఞాపకార్థం ఆయన తల్లి జాపతి జలజ, కుటుంబ సభ్యుల సహకారంతో గర్భిణులకు బాలింతలకు, డయాలసిస్ రోగులకు, అన్నార్తులకు సాయి భోజన్ అన్నదానం చేసినట్లు ట్రస్ట్ వ్యవస్థా పకులు కాంపల్లి శంకర్ - రాజేశ్వరి తెలిపారు. ఈ సందర్భంగా ఆస్పత్రిలోని, గర్భిణీలు, బాలింతలు, రోగులు, అన్నార్తులు, ఆసుపత్రి సిబ్బంది, సాయి భోజన్ అన్నదాన కార్యక్రమాన్ని వినియోగించుకున్నారు. వారందరూ అన్నదా నం చేయడం పట్ల సంతృప్తి వ్యక్తం చేస్తూ, బాయిజమ్మ సాయి సేవా ట్రస్ట్ వారికి మరియు దాతలకు కృతజ్ఞతలు తెలియజేశారు. ట్రస్ట్ ద్వారా ఆకలితో ఉన్నవారిని అతిథి సత్కారంతో ఆదరిద్దాం, అన్నదానంతో తృప్తి పరుద్దాం అని ట్రస్ట్ వ్యవస్థాపకులు కాంపల్లి శంకర్ - రాజేశ్వరి పిలుపునిచ్చారు. సేవే లక్ష్యం, సేవే మార్గంతో ట్రస్ట్ కొనసా గుతుందని, మానవ సేవే మాధవ సేవ అని త్రవిద్య, శ్రవిద్య, త్రయాక్షర్ సూచించారు. ఈ సేవా కార్యక్రమములో ట్రస్ట్ మేనేజర్ బొద్దున సతీష్, సభ్యులు



జేరిపోతుల చంద్రకళ, సేవకులు పోతురాజుల తిరుపతి, గుండేటి మొండి, గొర్లపల్లి సంతోష్, గుజ్జుల వెంకటేష్, ఆరెల్లి కుమార్, దాతలు తోట రాజేశ్వరరావు పాల్గొన్నారు. బాయిజమ్మసాయి సేవా ట్రస్ట్ ద్వారా అన్నదానం, సాయం అందించాలని అనుకునేవారు ట్రస్ట్ మేనేజర్ 8106550532, ఫౌండర్స్ 9959269975, 9949041595 సంప్రదించాలని తెలిపారు.

# కలెక్టర్ సర్క్యులర్ ప్రకారం 6 నెలల జీతాలు చెల్లించాలి

- ఐదో రోజుకు చేరిన హాస్టల్ వర్కర్స్ సమ్మె
- సిఐటియు జిల్లా కార్యదర్శి రత్నం రాజేందర్



**ఏటూరునాగారం, సెప్టెంబర్ 16(జనంసాక్షి):** గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలు, హాస్టల్స్ లలో పనిచేస్తున్న డైలి వేజ్ కార్మికుల ఆరు నెలల పెండింగ్ జీతాలు తక్షణమే కలెక్టర్ గెజిట్ ప్రకారం చెల్లించాలని, వేతనాలు తగ్గిస్తూ ఇచ్చిన జీవో నెంబర్ 64ను వెంటనే రద్దు చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి రత్నం రాజేందర్ డిమాండ్ చేశారు. గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలో హాస్టల్ డైలీ వేజ్ వర్కర్స్ యూనియన్స్ రాష్ట్ర జెఎసి పిలుపు మేరకు ఐటిడిఎ ముందు నిరవధిక సమ్మె ఐదవ రోజుకు చేరింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి రత్నం రాజేందర్ మాట్లాడుతూ ఐదు రోజులుగా కార్మికులు చేస్తుంటే ఒకవైపు హాస్టల్ లో పిల్లల వంటలు చేస్తున్న కూడా ప్రభుత్వం ఇప్పటివరకు సమ్మెను పరిష్కరించడం లేదని అన్నారు. ఏ ప్రభుత్వం అయినా వేతనాలు పెంచుతుందని కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వేతనాలు తగ్గించే విధంగా నిర్ణయాలు చేసి గిరిజన కార్మికులకు అన్యాయం చేస్తుందని అన్నారు. గత 30 సంవత్సరాలుగా లేని ఆంక్షలు ఇప్పుడు ఆర్థిక శాఖ పేరుతో ప్రభుత్వం వేతనాలు తగ్గింపుకు ఆదేశాలు ఇచ్చారని చెప్పారు. తక్షణమే పెండింగ్ లో ఉన్న ఆరు నెలల వేతనాలను జిల్లా కలెక్టర్ గెజిట్ ఆధారంగా చెల్లించే విధంగా ట్రెజరీలకు మార్గదర్శకాలను విడుదల చేయాలని అన్నారు. మరణించిన డైలీ వేజ్ వర్కర్ల స్థానంలో వారి కుటుంబ సభ్యులు ఐదు సంవత్సరాలుగా వెట్టి చాకిరి చేస్తున్న వారికి జీతాలు చెల్లించకుండా అధికారులు ఇబ్బంది పెడుతున్నారని అన్నారు. 10 లక్షల రూపాయల ప్రమాద బీమా సౌకర్యం మరియు ఐదు లక్షల రూపాయలు రిటైర్మెంట్ బెనిఫిట్స్, అంత్యక్రియలు ఖర్చు 50,000 ఇవ్వాలని డిమాండ్ చేశారు. వారాంతపు సెలవులు, రెండు జతల యూనిఫామ్ బట్టలతోపాటు గుర్తింపు కార్డులు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎండి దావూద్, హాస్టల్ వర్కర్లు నాగలక్ష్మి, జయలక్ష్మి, భాగ్యలక్ష్మి, కమల, సారిబాబు, రాజు, యాకలక్ష్మి, ప్రవంతి, రాజమ్మ, సమ్మక్క వసంత, లచ్చిరాం, సత్యం 150 మంది పాల్గొన్నారు.

# విద్యుత్ శాఖ సేవలు కేక



**బెల్లంపల్లి, సెప్టెంబర్ 16, (జనంసాక్షి):** విద్యుత్ శాఖ సేవలు కేక అనేలా సేవలందించారు. మంగళవారం నెన్నెల మండలం జెండా వెంకటాపూర్ చెరువు వద్ద అవడం సబ్ స్టేషన్ కు వచ్చే 33కేవీ లైన్ తెగి చెరువులో పడటంతో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడింది. విషయం తెలుసుకున్న లైన్ ఇన్స్పెక్టర్ మల్లేష్, లైన్మెన్ రాజన్న సాహసం చేసి, ట్యూబులు నడుముకు పెట్టుకొని తెగిపోయిన విద్యుత్ తీగలను తిరిగి అమర్చారు. ఎంతో సాహసం చేసి విద్యుత్ పునరుద్ధరణ కోసం కృషి చేసిన లైన్ ఇన్స్పెక్టర్ మల్లేష్, లైన్మెన్ రాజన్నను ప్రజలు అభినందించారు.

# అంగరంగ వైభవంగా ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు




**బెల్లంపల్లి, సెప్టెంబర్ 16, (జనంసాక్షి):** బెల్లంపల్లి నియోజకవర్గంలో మంగళవారం బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ 69వ జన్మదిన వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. బెల్లంపల్లి పట్టణంలో మునిసిపల్ మాజీ చైర్మన్ మత్తమారి సూరిబాబు, కాంగ్రెస్ పార్టీ పట్టణాధ్యక్షుడు ముచ్చర్ల మల్లయ్య, బెల్లంపల్లి రూరల్ పరిధిలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కారుకూరి రాంచందర్, కాసిపేట మండలంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రత్నం ప్రదీప్, బెల్లంపల్లి మండలంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సింగతి సత్యనారాయణ, నెన్నెల మండలంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గట్టు మల్లేష్, గొల్లపల్లి మాజీ ఎంపీటీసీ బొమ్మెన హరీష్ గౌడ్, వేమనపల్లి మండలంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సయ్యద్ సాబీర్ అలీ, మాజీ జడ్పీటీసీ రుద్రభట్ల సంతోష్ కుమార్, తాండూర్ మండలంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహ్మద్ ఈసా ఆధ్వర్యంలో ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే జన్మదినం సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు చేశారు. ఈకార్యక్రమంలో సీనియర్ నాయకులు మాట్లాడుతూ శాసనసభ్యుడు గడ్డం వినోద్ వెంకటస్వామి ఆయురారోగ్యాలతో, నిండు నూరేళ్లు వర్ధిల్లాలని మనస్ఫూర్తిగా ఆ భగవంతున్ని వేడుకుంటున్నామన్నారు. ఎమ్మెల్యే గడ్డం వినోద్ ఆరోగ్యంగా ఉంటేనే నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర ప్రచార కమిటీ జాయింట్ కన్వీనర్ నాతరి స్వామి, టిపిసిసి మెంబర్ చిలుముల శంకర్, ఎస్సి సెల్ కార్యదర్శి మల్లారపు చిన్నరాజం, ఓబీసీ వైస్ చైర్మన్ బండి ప్రభాకర్, జిల్లా జనరల్ సెక్రెటరీ గెల్లి జయరాం, చిలువేరు సత్యనారాయణ, తాండూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎండి ఈసా, మాజీ తాండూరు మండల అధ్యక్షులు సిరంగి శంకర్, మాజీ తాండూర్ మండల జెడ్పిటిసి సభ్యులు బానయ్య, మాజీ కౌన్సిలర్లు బొడ్డు నారాయణ, గెల్లి రాయలింగు, కటకం సతీష్, సురేష్, చింతపండు శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు సన్నీ బాబు, సీనియర్ నాయకులు డికొండ రాజలింగు, ఎండి నహీం, సేవాలాల్ జిల్లా అధ్యక్షులు బండి రాము, యూత్ కాంగ్రెస్ నాయకులు అఖిల్, హరీష్, సీనియర్ నాయకులు దుర్గం గోపాల్, జుమ్మిడి బానయ్య, మండల జనరల్ సెక్రెటరీ జాడి మహేష్, సీనియర్ నాయకులు దావ రమేష్, ఎస్సి సెల్ నాయకులు జమ్మికుంట విజయ్, పాల్గొన్నారు.

# బాధిత కుటుంబ సభ్యులకు పరామర్శ



**నెరడిగొండ సెప్టెంబర్16(జనంసాక్షి):** మండలంలోని లఖంపూర్ గ్రామానికి చెందిన మడవి బాపూరావు టీచర్ వారి మాతృ మూర్తి ఇటీవల స్వర్గస్తులైనారు. ఇట్టి విషయం తెలుసుకున్న సంబంధిత గిరిజన ఉపాధ్యాయులు సంఘ సభ్యులు మంగళవారం కుటుంబ సభ్యులకు కలిసి వారి అమ్మ ఆత్మకు శాంతి కలగాలని మండల గిరిజన ఉపాధ్యాయుల తరుపున వారి కుటుంబానికి ప్రగాఢ శానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పీఆర్టియు టీజీ జిల్లా అధ్యక్షులు ఆడే నూర్ సింగ్ జ్యోతి రామ్ రూపావత్ విట్టల్ చంద్రశేఖర్ భీంరావు వినోద్ శ్రీనివాస్ తుకారాం గంగారాం తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ బందోబస్తు నడుమ యూరియా పంపిణీ



**కాసిపేట సెప్టెంబర్ 16 (జనంసాక్షి):** కాసిపేట మండల కేంద్ర ంలోని సహకార సంఘం వద్ద మంగళవారం చేపట్టిన యూరియా బస్తాల పంపిణీ కార్యక్రమం పోలీస్ బందోబస్తు నడుమ సాగింది. సహకార సంఘానికి 266 బస్తాలు మాత్రమే రావడంతో అధికా రులు ఎన్ని ఎకరాలు ఉన్నా ఒక్క పాస్ బుక్ కు ఒక బస్తా చొప్పున పంపిణీ చేశారు. రైతులు ఉదయానే వచ్చి యూరియా కోసం రైతు వేదిక, సహకార సంఘం కార్యాలయానికి చేరుకొని క్యూ కట్టారు. వ్యవసాయ శాఖ అధికారులు వచ్చి రైతు వేదికలో రైతులను కూర్చో బెట్టి లైన్ విధానంలో పాస్ బుక్స్ తీసుకొని ఒక్క పాస్ బుక్ కు ఒకటి చెప్పున బస్తా ఇచ్చే విధంగా రసీదు రాసి ఇవ్వడంతో సహ కార సంఘం వద్ద రసీదు చూపిన వారికి బస్తా ఇచ్చే విధంగా ఏర్పాట్లు చేశారు. రైతులు భారీగా తరలి రావడంతో ఎటువంటి సంఘటనలు జరగకుండా పోలీస్ బందోబస్త్ ఏర్పాటు చేశారు.

# 18న ములుగు జిల్లాకు రానున్న ముఖ్యమంత్రి



**ములుగు ప్రతినిధి, సెప్టెంబర్ 16(జనంసాక్షి):** ఈనెల 18వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ములుగు జిల్లాకు రానున్నారు. ఆసియా ఖండంలోనే అతిపెద్ద గిరిజన జాతరగా పేరుందిన మేడారం సమ్మక్క సారలమ్మ జాతర అభివృద్ధి మాస్టర్ ప్లాన్ రూపొందించడంలో భాగంగా మేడారం వస్తున్నట్లుగా అధికారులు, రాజకీయ వర్గాలు చెబుతున్నారు. తెలంగాణ రాష్ట్రంలో టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ప్రతిపక్ష నేత హోదాలో మేడారం వనదేవతల వద్దకు వచ్చి తల్లుల ఆశీస్సులతో ఇక్కడి నుండి పాదయాత్ర ప్రారంభించారు. అనంతరం జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఆయన భారీ మెజార్టీతో గెలవడమే గాక కాంగ్రెస్ పార్టీ మెజారిటీ సభ్యులతో గెలుపొందడంతో ముఖ్య మంత్రి అయ్యారు. ప్రస్తుతం రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి హోదాలో మేడారం రానున్నారు. వాస్తవానికి ఈనెల 13వ తేదీన మేడారం వస్తారని ప్రోగ్రాం నిర్ణయం అయిన నేపథ్యంలో అనివార్య కారణాల వల్ల ఆయన రాక వాయిదా పడింది. దీనితో తిరిగి ఈ నెల 18 ములుగు జిల్లా మేడారం సమ్మక్క సారలమ్మ వద్దకు వస్తారని ప్రోగ్రాం నిర్ణయించనైనది. 2026 జనవరి 28 నుంచి 31వ తేదీ వరకు మేడారం మహా జాతర జరగనుంది. జాతరకు మునుపెన్నడూ లేని రీతిలో ప్రభుత్వం 150 కోట్ల రూపాయలు మంజూరు చేసింది. ఈ నిధులతో జాతరకు వచ్చే భక్తులకు సకల సౌకర్యాలు కల్పించనుంది. అలాగే శాశ్వత అభివృద్ధి పనుల కోసం రూపాయలు 236 కోట్లు ప్రభుత్వం కేటాయించింది. మాస్టర్ ప్లాన్ కింద రహదారులు, వసతి గృహాలు, సౌకర్యాల కేంద్రాలు, శాశ్వత మౌలిక వసతులకు నిర్మాణం చేపట్టనున్నారు. ఆసియా ఖండంలోనే అతిపెద్ద గిరిజన జాతర అయిన మేడారం సమ్మక్క సారక్క జాతర కోసం ప్రభుత్వం భారీగా నిధులు కేటాయించడం పట్ల జిల్లాలో చర్చనీయాంశంగా మారింది. మునుపెన్నడూ లేని రీతిలో మంత్రి సీతక్క ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ సర్కార్ అత్యధికంగా నిధులు కేటాయించడం పట్ల మేడారం భక్తుల్లో, గిరిజనుల్లో ఆనందం వెల్లి విరుస్తుంది.

# బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం

- మాజీ ఎంపీపీ సునావత్ రమేష్ నాయక్

**గూడూరు,సెప్టెంబర్ 16(జనంసాక్షి):** ఇటీవల గూడూరు గ్రామ పంచాయతీ పరిధిలోని చెంద్రుగూడెం గ్రామానికి చెందిన ఎండి యాకు బ్ పాషా మృతి చెందగా మంగళవారం వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించే ప్రగాఢ సానుభూతిని తెలిపి వారి ఆత్మకు శాంతి చేకూరాలని వేడుకున్నారు అనంతరం వారి కుటుంబ సభ్యు లకు ఆర్థిక సహాయం చేసిన మాజీ ఎంపీపీ సునావత్ రమేష్ నాయ క్. అనంతరం అక్కడి నుండి కోదూరు గ్రామపంచాయతీ పరిధిలోని నిరుపేద కుటుంబానికి చెందిన ఎస్కే యాకుబీ మనువడు ప్రమాదవశాత్తు కింద పడిపోయి చేయి విరగగా అక్కడికి వెళ్లి అతనిని పరా మర్శించి ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో పెసరి శివ,కన్నెబోయిన వెంకన్న,హెచ్ శివ,ఎలమందల రవీందర్, దోమ సతీష్,తదితరులు పాల్గొన్నారు.



# నూతన తహసీల్దార్ ను మర్యాద పూర్వకంగా కలిసిన మీ సేవ నిర్వాహకులు



**సారంగాపూర్,సెప్టెంబర్ 16,(జనంసాక్షి):** సారంగాపూర్ మండల నూతన త హసీల్దార్ గా బాధ్యతలు చేపట్టిన సంధ్యారాణి ని మంగళవారం రోజు మీసేవ నిర్వాహకులు మర్యాదపూర్వకంగా కలిసి, పుష్పగుచ్చం అందజేసి శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మీ సేవ నిర్వాహకులు శివ ప్రసాద్ గౌడ్, కైసర్,మహేందర్,భూమేష్, సందీప్,మసూద్ తదితరులు పాల్గొన్నారు.

## పెంచికల్ పేట్ ఫోటో, వీడియో గ్రాఫర్స్ సంక్షేమ సంఘం



**పెంచికల్ పేట్ సెప్టెంబర్ 16, (జనంసాక్షి):** ఈనెల 19, 20, 21 తేదీలలో హైదరాబాదులో నిర్వహించే ఫోటో ట్రేడ్ ఎక్స్పో పోస్టర్ ఆవిష్కరణ ఈరోజు పెంచికల్ పేట్ మండల కేంద్రము లోని శ్రీరామ డిజిటల్ స్టూడియో వద్ద యూనియన్ సభ్యుల చేతుల మీదుగా పోస్టర్ ఆవిష్కరించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో కొమరం భీం జిల్లా అధ్యక్షులు షేక్ సమీర్ గారు, ప్రదాన కార్యాదర్శి నీలి సతీష్. జిల్లా కోశాధి కారి రాచర్ల వినయ్ జిల్లా ఉపాధ్యక్షుడు వావిలాల రాజు ఆసిఫాబాద్ పట్టణ కోశాధికారి షేక్ హమీద్. పెంచికల్ పర్ ఫోటో వీడియో గ్రాఫర్స్ యూనియన్ సభ్యులు సంతోష్. పెంటయ్య. కిరణ్. హరికృష్ణ. సతీష్. వినోద్ . అంజన్న, రాజు, పెంచికల్ పేట్ మండల ఫోటో వీడియో గ్రాఫర్స్ సభ్యులు పాల్గొన్నారు.

## ఈ నెల 22 నుండి ఓపెన్ ఎస్.ఎస్.సి , ఓపెన్ ఇంటర్ పరీక్షలు

- జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్. యాదయ్య

**మంచిర్యాల ప్రతినిధి సెప్టెంబర్ 16, (జనంసాక్షి):** జిల్లాలో ఈనెల 22వ తేదీ నుండి 28వ తేదీ వరకు ఓపెన్ ఎస్.ఎస్.సి., ఓపెన్ ఇంటర్ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్. యాదయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు, మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని, జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలలో పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈనెల 22, 23, 24, 25, 26, 27, 28 తేదీలలో కార్యచరణ ప్రకారంగా పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని, అక్టోబర్ 6, 13 తేదీలలో ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేయడం జరుగుతుందని, సకాలంలో పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని తెలిపారు.

## ఏకలవ్యుడుకి ఏకాగ్రత ఎక్కువ



**పాలకుర్తి, సెప్టెంబర్ 16(జనంసాక్షి):** ఏకాగ్రతలో ఏకలవ్యుడిని ఆదర్శంగా తీసుకొని విద్యనభ్యసించి దేశ ప్రగతికి ఆదివాసీలు, ఎస్టీలంతా ముందుండాలని. ఆలిండియా ఎరుకల హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు దేవరాయ సాయిలు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని పాలకుర్తి, జనగాం రూట్లో బస్టాండ్ వద్ద ఏకలవ్యుడి విగ్రహం ఏర్పాటు కోసం ముఖ్య అతిథిగా హాజరై భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలోనే ఏకలవ్యుడి విగ్రహం ఏర్పాటు చేసేందుకు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ (ఎంఎల్) లిబరేషన్ జిల్లా కార్యదర్శి గుమ్మడిరాజు సాంబయ్య, అంగిడి సోమనర్సయ్య, సురేష్, కృష్ణ, యాకయ్య, రాంచందర్, వెంకటయ్య, రాజు, ఉప్పలయ్య ఉన్నారు.

# కార్మికుల కోసం పోరాడే యూనియన్ ఐఎన్టియుసి

– ఐఎన్టియుసి బ్రాంచి ఉపాధ్యక్షుడు జెట్టి శంకర్ రావు




**నస్పూర్(జనంసాక్షి):** కార్మికుల కోసం పోరాడే యూనియన్ ఐ.ఎన్.టి.యు.సి అని మంగళవారం రోజున నస్పూర్ శ్రీరాంపూర్ ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో బ్రాంచి సెక్రెటరీ జెట్టి శంకర్ రావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణి గుర్తింపు కార్మిక సంఘంగా కార్మిక సమస్యలపై యాజమాన్యాన్ని ఒప్పించాల్సిన ఎఐటియుసి యూనియన్ హక్కులు సాధించే సత్తా లేకనే ఈనెల 12న సింగరేణి యాజమాన్యంతో జరిగిన స్ట్రక్చర్ సమావేశాన్ని బహిష్కరించిందని ఆరోపించారు.గత ప్రభుత్వాలు కార్మిక సమస్యలపై చర్చించే స్ట్రక్చర్ సమావేశాలను నిలిపివేస్తే,ప్రస్తుత ప్రభుత్వం కార్మిక సమస్యలపై నిర్మాణాత్మకమైన విధి విధానాల కోసం స్ట్రక్చర్ సమావేశాలను నిర్వహిస్తుందని తెలిపారు.కార్మిక సమస్యలపై చర్చించిన తర్వాత పరిష్కరించని పక్షంలో నిరసన వ్యక్తం చేసే అవకాశం ఉన్న బహిష్కరించడం కార్మికులపై వారికి ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనం అన్నారు.ప్రభుత్వం ఏర్పాటు చేసిన సమావేశాలను బహిష్కరించడం కార్మికులకు నష్టం కలిగిస్తుందని ఈ విధానాన్ని ఐ.ఎన్.టి.యు.సి యూనియన్ ఖండిస్తుందన్నారు.సింగరేణిలో రాజకీయ జోక్యం ఎక్కువ అయిందని అసత్య ప్రచారాలు మానుకోవాలని హితవు పలికారు.కార్మిక సమస్యలపై ఐ.ఎన్.టి.యు.సి అగ్రనాయకత్వం ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తుందని తెలిపారు. కార్మికులకు లాభాల వాటా త్వరలోనే ప్రకటిస్తారని అన్నారు,అదే విధంగా మారుపేర్ల సవరణ,నూతన భూగర్భ గనులను ప్రారంభం,కార్మికులకు సొంతింటి పథకం అమలు,మెడికల్ బోర్డు నిర్వహించాలని, డిస్మిస్ కార్మికులకు ఒక అవకాశం కల్పించాలని,పదోన్నతులు,బదిలీలు పారదర్శకంగా నిర్వహించాలని కోరారు.ఈ సమావేశంలో ఐఎన్ టియుసి నాయకులు కుమారస్వామి,ఏనుగు రవీందర్ రెడ్డి,పేరం రమేష్,బీం రవి,నీలం సదయ్య,మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎమ్మెల్యే గడ్డం వినోద్ జన్మదిన వేడుకలు

**బెల్లంపల్లి, సెప్టెంబర్ 16, (జనంసాక్షి):** బెల్లంపల్లి నియోజకవర్గం నెన్నెల మండలంలో మంగళవారం ఎమ్మెల్యే గడ్డం వినోద్ 69వ జన్మదినం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. నెన్నెల హై స్కూల్లో విద్యార్థులకు 50 భోజన ప్లేట్లు అందజేశారు. స్మైల్ షేర్స్ అర్ఫనేజీలో వృద్ధులు, పిల్లలకు అన్నదానం నిర్వహించారు. బెల్లంపల్లి 100 పడకల ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. నెన్నెల మండల కేంద్రంలోని బాయ్స్ హాస్టల్ విద్యార్థులకు క్రీడా కిట్ల పంపిణీ చేశారు. మండల ఆరోగ్య ఉపకేంద్రంలో పిల్లలకు అవసరమైన నెబ్యులైజర్ మెషిన్ అందజేశారు. అనంతరం నెన్నెల మండల కేంద్రంలో కేక్ కటింగ్ చేసి, ప్రజలకు మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాల్లో నెన్నెల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గట్టు మల్లేష్, గొల్లపల్లి మాజీ ఎంపీటీసీ బొమ్మెన హరీష్ గౌడ్, యూత్ అధ్యక్షుడు కంపెల రాజశేఖర్, గురునాథం మల్లా గౌడ్, సుంకరి శ్రీనివాస్, గడ్డం సాంబ మూర్తి గౌడ్, గట్టు బానేష్, చెన్నోజి శంకరయ్య, తోట శ్రీనివాస్ పటేల్, గడ్డం పెంటా గౌడ్, ఓరం శంకరీ, ఎండీ నజీర్, గడ్డం శ్రీనివాస్ గౌడ్, గడ్డం చంద్రమౌళి గౌడ్, సింగతి తిరుపతి, తిరుపతి రెడ్డి, పోచి రెడ్డి, గొలుసుల మధునయ్య, గట్టు శివలింగు, గోలేటి రాజారాం, కుమ్మరి రవి, జంగిలి కైలాస్, మహిళ నాయకులు బొమ్మెన శ్రీమతి దేవి, జంగిలి దుర్గక్క,గోలేటి సంధ్య, యువజన కాంగ్రెస్ నాయకులు కుడెంత స్వామి, మిట్ట కిరణ్, గన్న సతీష్, పుప్పాల చిరంజీవి,మిట్ట వెంకటేష్, నారా మల్లేష్, పురంశెట్టి నరేష్, మంచర్ల సాయి, శాంతి,



మెండే తిరుపతి, దండంగి పవన్, రాకేష్, రాచర్ల రాజేష్, అల్లంపల్లి సంజీవ్, జింజిరి సీతారాం, ఇందరాపు సాయి, శ్రావణ్, రాచర్ల అనిల్, గోగర్ల రాజశేఖర్, దుర్గం శశి కార్యకర్తలు, యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నిధులు వస్తేనే పండుగల ఏర్పాటు పనులు చేస్తాం

- పంచాయితీ కార్యదర్శుల వినతి



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** గ్రామ పంచాయితీలకు నిధులు వస్తేనే పండుగల ఏర్పాటు పనులు చేస్తామని భూపాలపల్లి మండల పంచాయితీ కార్యదర్శులు మంగళవారం, స్థానిక తహసీల్దార్, ఎంపీడీఓ లకు వినతిపత్రం అందజేశారు. బతుకమ్మ, దసరా ఉత్సవాలు వస్తున్నందున గ్రామపంచాయతిలలో నిధులు లేవని, సిబ్బంది మూడు నెలలుగా వేతనాలు ఇవ్వలేదని, వారు కూడా పనులు చేసే పరిస్థితిలో లేరని విన్నవించుకున్నారు. ఏవైనా నిధులు గ్రామపంచాయితీలకు మళ్లిస్తేనే పనులు జరుగుతాయని దీనిపై స్పందించి నిధుల విడుదలకు కృషి చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శులు కల్పన, శ్రీలత, కవిత, సౌజన్య, కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

## పాలకుర్తిలో ఆర్టీవో అధికారుల తనిఖీలు

**పాలకుర్తి, సెప్టెంబర్ 16(జనంసాక్షి):** జనగాం జిల్లా రవాణాశాఖ అధికారులు (ఆరీటీవో) మంగళవారం మండల కేంద్రంలోని రాజీవ్ చౌరస్తాలో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ మోటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్లు మహేశ్ గౌడ్, సంపత్ గౌడ్ మాట్లాడుతూ జిల్లాలో పలు మండలాల్లో వాహనాల తనిఖీ చేపట్టినట్లు తెలిపారు. ప్రతి వాహనానికి ఆర్సీతో పాటు డ్రైవింగ్ లైసెన్స్, ఇతర పత్రాలు కూడా వెంట ఉండాలని తెలిపారు. పొల్యూషన్, ఫిట్నెస్ ఉండాలని సూచించారు. వాహనాలు సరైన పత్రాలు లేకుండా వాహనాలు సీజ్ చేస్తామని అన్నారు. వాహనాలు నడిపే వారు తప్పకుండా అన్ని రకాల పత్రాలు వెంట ఉంచుకోవాలని సూచించారు. ఈ తనిఖీలో మొత్తం 7 రకాల వివిధ వాహనాలను సీజ్ చేసినట్లు తెలిపారు. వారి వెంట సిబ్బంది ఉన్నారు.

## సైబర్ నేరాలపై పోలీసుల అవగాహన

- మహబూబాబాద్ టౌన్ ఇన్స్పెక్టర్ గట్ల మహేందర్ రెడ్డి

**మహబూబాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 16(జనంసాక్షి):** మహబూబాబాద్ పట్టణంలోని జెఎన్టియు హెచ్ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమంలో మహబూబాబాద్ టౌన్ ఇన్స్పెక్టర్ గట్ల మహేందర్ రెడ్డి మాట్లాడుతూ ఈ మధ్య కాలంలో విద్యార్దులు ఎక్కువగా ఇంస్టాగ్రామ్, ఫేస్బుక్, ట్విట్టర్, ఇతర ఆన్లైన్ గేమ్స్, వాట్సాప్ వీడియో కాల్స్, ఆన్లైన్ అరెస్ట్లు, ఓటిపిలు మెదలగు ఆన్లైన్ మోసాలకు గురవుతున్నారని తెలియపరచినారు. అట్టి నేరాలపట్ల జాగ్రత్తగా ఉండాలని, ఒకవేళ ఎవరైనా సైబర్ నేరానికి గురైతే వెంటనే 1930 టోల్ ఫ్రీ నెంబర్ కి కాల్ చేసి మరియు స్థానిక పోలీస్ వారికి పిర్యాదు చెయ్యాలని తెలిపారు. ఈ అవగాహన కార్యక్రమంలో కళాశాల యాజమాన్యంతో పాటు సుమారు 300 మంది విద్యార్థిని విద్యార్థులు మరియు మహబూబాబాద్ టౌన్ ఎస్సై అశోక్ మరియు పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.



## మేడ్చల్‌లో రైల్వే వంతెన సిద్ధిలాలను సొంత ఖర్చులతో

# తొలగించిన ముల్లి జంగయ్య, వేముల మహేష్



ఘట్కేసర్ సెప్టెంబర్, 16 (జనంసాక్షి) : మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ మున్సిపల్ రైల్వే వంతెన నిర్మాణం లో భాగంగా సోమవారం వంతెన పక్కన ఉన్న బిర్యానీ పాయింట్ తొలగించి అదేవిధంగా ఇరువైపులా ఉన్న సిద్ధిలాలను సొంత ఖర్చులతో తొలగింప జేస్తున్న ఘట్కేసర్ మున్సిపల్ సీనియర్ నాయకులు ముల్లి జంగయ్య యాదవ్, మేడ్చల్ బి- బ్లాక్ అధ్యక్షులు వేముల మహేష్ గౌడ్. ఈ సందర్భంగా ముల్లి జంగయ్య యాదవ్ మాట్లాడుతూ.. ఘట్కేసర్ రైల్వే వంతెన నిర్మాణం లో భాగంగా వంతెన ప్రక్కన ఉన్న బిర్యానీ పాయింట్ తొలగింప చేసి వంతెన ఇరువైపులా ఉన్న సిద్ధిలాలను సొంత ఖర్చులతో ట్రాక్టర్ మరియు జేసీబీ తో తొలగిస్తూ.. వాహనదారులకు, అదేవిధంగా బస్సు మరియు ఇతర వాహనాలు రాకపోకలకు అనుగుణంగా ఉండేలా రోడ్డు చదును చేపిస్తున్నాం అని తెలుపుతూ, మరి కొద్ది రోజుల్లో బిటి రోడ్డు ఏర్పాటు చేస్తామని ఈ సందర్భంగా ప్రజలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సారా శ్రీనివాస్ గౌడ్ , మాజీ కౌన్సిలర్ కడపోల్ల మల్లేష్, డీసీసీ కార్యదర్శి ఉల్లి మొయినార్టీ అధ్యక్షులు ఫరూక్, ఎస్సీసెల్ అధ్యక్షులు శ్రీనివాస్, యూత్ అధ్యక్షులు సంజీవ్ రెడ్డి, మాజీ వార్డు సభ్యులు సల్లూరి నర్సింగ్ రావు, మాజీ ఆలయ ధర్మకర్త మెరుగు నరేష్, గోదా గణేష్, కాయుమ్ , నర్సింగ్ రావు, సత్తి రెడ్డి, పాల్గొన్నారు.

## తల్లి కూతురు అదృశ్యం



మొయినాబాద్ సెప్టెంబర్ 16 (జనంసాక్షి) : తల్లి కూతురు అదృశ్యమైన ఘటన మొయినాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మొయినాబాద్ మున్సిపల్ పరిధిలోని ఎన్కేపల్లి గ్రామానికి చెందిన గుగ్లోత్ మోహన్ నాయక్ వయస్సు (29) వృత్తి నగరంలోని ప్రైవేట్ ఉద్యోగిగా పని చేస్తున్నాడు. అతని భార్య గుగ్లోత్ సునీత వయస్సు (25) తన కూతురు మీనాక్షి వయస్సు(10) 13-09-2025 నాడు ఉదయం తన భర్తతో చిన్న గొడవ జరగడంతో మనస్తాపంతో ఇంట్లో ఎవరికీ చెప్పకుండా తన కూతురు మీనాక్షిని తీసుకొని ఇంటి నుండి వెళ్లిపోయింది. తిరిగి ఇంటికి రాలేదు. తన భార్య కూతురి కోసం అన్ని ప్రదేశాలలో వెతికిన బంధువులకు కూడా ఫోన్ చేసి తెలుసుకున్న ఆచూకీ లభించలేదు . దీంతో ఆమె భర్త గుగ్లోత్ మోహన్ నాయక్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

## పేద ప్రజలకు ఆపన్నహస్తం సీఎంఆర్ఎఫ్



రాజేంద్రనగర్, సెప్టెంబర్16 (జనంసాక్షి): ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన సీఎంఆర్ఎఫ్ చెక్కుల తో పేద ప్రజలకు ఆపన్నహస్తం లా మారిందని గుడిమల్కాపూర్ ఎఎంసి చైర్మన్ తలారి మల్లేష్ ముదిరాజ్, ఖానాపూర్ మాజీ సర్పంచ్ ఆర్. నరసింహ లు పేర్కొన్నారు. మంగళవారం వారి సహకారంతో ఖానాపూర్ గ్రామానికి చెందిన కొమ్ము సుగుణమ్మ అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం సిఎంఆర్ఎఫ్ దరఖాస్తు చేసుకోగా మంజూరైన రూ.60 వేలన చెక్కును ఎమ్మెల్యే లబ్ధిదారునికి అందజేశారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారుని కుటుంబ సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## బతుకమ్మ, దసరా పండుగల ఏర్పాట్లను

### పరిశీలించిన కమీషనర్



జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి): భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని వివిధ ప్రాంతాల్లో బతుకమ్మ, దసరా పండుగల ఏర్పాట్లను మంగళవారం మున్సిపల్ కమీషనర్ బిర్రు శ్రీనివాస్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రాముఖ్యత గల పండుగ బతుకమ్మ పండుగ అని, ఈ బతుకమ్మ పండుగ, దసరా పండుగలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా పురపాలక సంఘం పరిధిలోని పుల్లూరి రామయ్యపల్లి, మహబూబ్ పల్లి, భాస్కర్ గడ్డ, వేషాలపల్లి లో గల బతుకమ్మ ఆడు స్థలాలను పరిశీలించినట్లు తెలిపారు. బతుకమ్మ ఆడు స్థలాల్లో ప్రజలకు సమకూర్చవలసిన అవసరాల గూర్చి సంబంధిత అధికారులతో చర్చించి వాటిని తూచా తప్పకుండా అమలు పరచాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాలని ఆదేశించారు, బతుకమ్మ ఆడు స్థలాలు చదును చేయడం, లైటింగ్ అరేంజ్మెంట్స్, చెరువుల వద్ద ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ప్రజలకు తగు జాగ్రత్తలు తెలియపరుస్తూ కార్యాలయ సిబ్బంది ఎప్పటికప్పుడు తగు సూచనలు ఇవ్వాలని తెలిపారు. అదేవిధంగా పట్టణ పరిధిలో గల మహబూబ్ పల్లి లో సీసీ రోడ్ నిర్మాణ పనులను, భాస్కర్ గడ్డలో సిసి డ్రైన్ నిర్మాణ పనులను పరిశీలించి తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అసిస్టెంట్ ఇంజనీర్ బి. రజనీకర్, మున్సిపల్ టెక్నికల్ ఆఫీసర్ బి. మానస, మున్సిపల్ సానిటరీ ఇన్స్పెక్టర్ జీ నవీన్, వర్క్ ఇన్స్పెక్టర్ లు, వార్డుల సిబ్బంది పాల్గొన్నారు.

## జిఎం కార్యాలయంలో టార్గెట్

### కమిటీ సమావేశం



శ్రీరాంపూర్ (జనంసాక్షి): ఏరియా సింగరేణి జిఎం కార్యాలయంలో జిఎం శ్రీనివాస్ అధ్యక్షతన జిఎం కార్పోరేట్ ప్రాజెక్ట్ అండ్ ప్లానింగ్,కార్పోరేట్ టార్గెట్ కమిటీ కన్వీనర్ మనోహర్ ఆధ్వర్యంలో శ్రీరాంపూర్ ఏరియా గనుల ఉత్పత్తి లక్ష్యాల నిర్ణయం కోసం టార్గెట్ కమిటీ సభ్యుల సమావేశం నిర్వహించారు.ఈ సమావేశం లో 2026-27 ఆర్థిక సంవత్సరంలో నిర్దేశించిన లక్ష్యాలను,బొగ్గు నాణ్యతను ఉత్పత్తి సాధించేందుకు అవసరమయ్యే యంత్రాలు,పని స్థలాలు,పరికరాలు,బొగ్గు ఉత్పత్తికి అవసరమైన భూసేకరణ, ఎదుర్కొంటున్న సమస్యలు,వాటి పరిష్కారం మొదలగు అంశాల పై కమిటి సభ్యులు చర్చలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఉపరితల గనుల జిఎం సూర్యనారాయణ రాజు,భూగర్భగనుల జిఎం రఘురాం రెడ్డి, ఐ,పిఎం శ్రీహరి,ఎస్ఒటు జిఎం సత్యనారాయణ, ఆర్కే 7 గ్రూప్ ఏజెంట్ కుర్మ రాజేందర్, ఇందారం ఉపరితల గని ప్రాజెక్ట్ ఆఫీసర్ ఏవీ రెడ్డి,ఏజెంట్లు శ్రీధర్, వెంకటేశ్వర్లు, రవికుమార్,ఏరియా ఇంజనీర్ సాంబశివరావు, డీజీ

## ఉత్సాహంగా, భక్తిశ్రద్ధతో చిలుకూరులో

### నిర్వహించబడిన ఉట్ల పండుగ



మొయినాబాద్ సెప్టెంబర్ 16 (జనంసాక్షి) : శ్రీకృష్ణ జన్మాష్టమిని పురస్కరించుకొని చిలుకూరులో సాంప్రదాయభరితంగా ఉట్ల పండుగ ఘనంగా నిర్వహించబడింది. భక్తి, ఉత్సాహం, మరియు సమాజ ఐక్యతను కలగలిపే ఈ పండుగ ద్వారా చిలుకూరు మళ్లీ ఆధ్యాత్మికతతో నిండిపోయింది. పవిత్రమైన చిలుకూరు బాలాజీ దేవాలయంలో నిర్వహించబడిన ఈ వేడుకకు పరిసర గ్రామాల నుంచి భక్తులు, కుటుంబాలు, హర్షధ్వానాలతో ప్రాంతం మొత్తం శ్రీవాసుదేవుని లీలల కు ప్రాణం పోసినట్లు అనిపించింది. "ఉట్ల పండుగ అంటే కేవలం హాండీ పగలగొట్టడం కాదు – అది వర్గ, కుల, తరగతుల మధ్య ఉన్న భిన్నతలను తొలగించడం," "ఈ వార్షిక పండుగ మనందరినీ శ్రీకృష్ణుని చమత్కారాత్మకమైన, శక్తివంతమైన మరియు పరమాత్మతో ఐక్యతను ప్రతిబింబించే ఒక అనుభూతిగా మారుతోంది."

## రైతు వేదిక వద్ద, యూరియా

### కోసం పడిగాపులు

పెంచికల్ పేట్ సెప్టెంబర్, 16,(జనంసాక్షి): మండలంలోని రైతు వేదిక ఆధ్వర్యంలో, యూరియా కోసం రైతులు బారులు తీరడం తో, క్యూలో తొక్కిసా లాట, జరగకుండా ఉండ్డేకు, ఎస్. ఐ. అనిల్ కుమార్ ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగింది. అన్నదాతలు దాదాపుగా, ఉదయం నుండి, మధ్యాహ్నం వరకు ఎండలో పడిగాపులు కాస్తూ నిల్చున్నారనితెలిపారు. ఇకనైనా యూరియా కొరత లేకుండా చూడాలని అధికారులను వేడుకున్నారు. ఎంలురవీందర్,సివిల్ ఆనంద్‌కుమార్, పాల్గొన్నారు.



## సూరారం సిరి ఫ్యూచర్ కిడ్ స్కూల్లో ఫ్లవర్స్ డే సంబరాలు





సూరారం: సిరి ఫ్యూచర్ కిడ్స్ స్కూల్లో ఫ్లవర్స్ డే సంబరాలు ఘనంగా జరిగాయి. చిన్నారులంతా ఉత్సాహంగా పాల్గొని, తల్లిదండ్రుల ప్రోత్సాహంతో కార్యక్రమం విజయవంతం చేశారు. ప్రిన్సిపల్ కృష్ణారెడ్డి చిన్నారుల ప్రదర్శనలను ప్రశంసిస్తూ, ఈ దే ద్వారా పిల్లల్లో సృజనాత్మకతను పెంపొందించడంలో దోహదపడిందని తెలిపారు.

# కడియం శ్రీహరిపై అనుచిత వ్యాఖ్యలు మానుకోవాలి

- చిల్పూర్ దేవస్థాన చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు



**స్టేషన్ ఘన్పూర్, సెప్టెంబర్ 16 (జనంసాక్షి) :** నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తున్న మాజీ ఉపముఖ్యమంత్రి, కడియం శ్రీహరి పై చేస్తున్న అనుచిత వ్యాఖ్యలు మాజీ ఎమ్మెల్యే రాజయ్య మానుకోవాలని చిల్పూర్ దేవస్థాన చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు అన్నారు. చిల్పూర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పొట్లపల్లి శ్రీదర్ రావు మాట్లాడుతూ రాజకీ యంగా ఎదుర్కోలేక మాజీ ఎమ్మెల్యే రాజయ్య ఏం మాట్లాడుతున్నాడో అర్థం కావడం లేదని అన్నారు. ప్రజల ఆదరణ లేక ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతు న్నాడని, 200 కోట్లు కడియం శ్రీహరి తీసుకున్నాడని నిరూపిస్తే ఏ నిర్ణయా నికైనా కట్టుబడి ఉంటామని సవాల్ విసిరారు. నియో జకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తున్న కడియం శ్రీహరి పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఊరుకునేది లేదన్నారు.రాజీనామాచేయిఅనడానికి రాజయ్య ఎవరిని, రాజకీయంగా ఎదు ర్కోలేక కుటుంబ సభ్యులను విమర్శిస్తున్నాడని అన్నారు.రాజయ్య బేషరతుగా కడియం శ్రీహరికి బహిరంగ క్షమాపణ చెప్పాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కడియం అభిమా నులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన వేడుకకు ఏర్పాట్లు పూర్తి



**వరంగల్ ప్రతినిధి, సెప్టెంబర్ 16(జనంసాక్షి):** ప్రజాపాలన వేడుకలకు పక్కద్బంది ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. మంగళవారం అజాం జాహి గ్రౌండ్స్‌లో కొత్త కలెక్టరేట్ (ఐడిఓసి) ప్రక్క నిర్వహించనున్న వేడుకల ఏర్పాట్లను కలెక్టర్ క్షేత్ర స్థాయిలో పరిశీలించి సమర్ధవంతంగా నిర్వహించుటకు అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ వేడుకకు ముఖ్య అతిథిగా రాష్ట్ర అటవీ పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ విచ్చేసి ఈ నెల 17న ఉదయం 10 గంటలకు జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తారని అన్నారు. ఈ సందర్భంగా సీటింగ్ ఏర్పాట్లు, షామియానా, బారికేడింగ్, తదితర ఏర్పాట్ల పరిశీలించారు. ఈ కార్యక్ర మంలో ఆర్ అండ్‌బి ఈఈ జితేందర్ రెడ్డి, ఆర్డీవో సత్యపాల్ రెడ్డి, ఎన్పిసిని ఎల్ ఎస్ ఈ గోపాల్ రెడ్డి, డిబిసిడిఓ పుష్పలత, తహసీల్దార్ ఇక్బాల్ పాల్గొన్నారు.

# ప్రభుత్వ మాత,శిశు ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**నిర్మల్ రూరల్,సెప్టెంబర్16 (జనంసాక్షి):** జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ మాత, శిశు ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ముందుగా మహిళా శక్తి క్యాంటీన్‌ను పరిశీలించిన కలెక్టర్, భోజనం నాణ్యత,పరిశుభ్రతపై వివరాలను తెలుసుకున్నారు.అనంతరం లాబొరేటరీ,స్కానింగ్ కేంద్రం,ఇన్‌వార్డు, అవుట్‌వార్డు,ఆపరేషన్ థియేటర్,ఓపి వార్డు,బాలింతల వార్డులను సందర్శించి రోగుల పరిస్థితి,అందిస్తున్న వైద్యసేవలను పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ వైద్యులకు పలు సూచనలు చేస్తూ గర్భిణీలకు, బాలింతలకు ప్రత్యేక వైద్య సేవలు సమయానికి అందించాలన్నారు. ప్రసవాల సమయంలో ఎటువంటి నిర్లక్ష్యం చోటుచేసుకోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.రోగులతో మృదువుగా,శ్రద్ధగా వ్యవహరించి,అవసరమైన మందులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంచాలని ఆదేశించారు.ఆసుపత్రి ప్రాంగణం శుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించి ప్రతిరోజూ పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టాలని కలెక్టర్ స్పష్టం చేశారు.వైద్యులు,సిబ్బంది తమ బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించి రోగుల విశ్వాసాన్ని నిలబెట్టాలని కలెక్టర్ సూచించారు.ఈ తనిఖీలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్,జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి పర్యవేక్షకులు గోపాల్ సింగ్,ఆసుపత్రి పర్యవేక్షకులు సరోజ, వైద్యులు డాక్టర్ విశ్వనాథ్, సిబ్బంది, పాల్గొన్నారు.



# పుట్ట మధు దిష్టిబొమ్మ ను దహనం చేసిన మహిళా కాంగ్రెస్ నాయకులు



**కాటారం సెప్టెంబర్ 16(జనంసాక్షి):** మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు స్వార్థ రాజకీయాల కోసమే ఆరోపణలు చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకులు పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రంలో పుట్ట మధు దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. అనంతరం పలువురు మహిళా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ, రాజకీయంగా మంత్రి శ్రీధర్ బాబు ఎదుర్కోలేక తండ్రి స్వర్గీయ మాజీ స్పీకర్ శ్రీపాద రావు పై ఇష్టానుసారంగా పుట్ట మధు మాట్లాడుతున్నాడని,ఇది కేవలం రాజకీయ స్వలాభం కోసం అజాతశత్రువుగా, మంథని నియోజవర్గ అభివృద్ధి ప్రదాతగా పిలవబడ్డ శ్రీపాద రావు పై నిందలు వేయడం సరికాదని హెచ్చరించారు. స్వర్గీయ శ్రీపాద రావు గురించి సంస్కారహీనంగా తప్పుడు ప్రచారాలు చేయడం మానుకోవాలని తెలిపారు., మంథని నియోజకవర్గం నుండి మూడు సార్లు ఎమ్మెల్యే గా గెలిచి మారుమూల ప్రాంతాన్ని అభివృద్ధి పరిచిన ఘనత శ్రీపాద రావుకే దక్కిందని, అలాంటి మహనీయుని గుర్తుగా విగ్రహాలు ఏర్పాటు చేస్తే తప్పేంటని ప్రశ్నించారు, శ్రీపాద రావును రాజకీయంగా వాడుకొని మంత్రి శ్రీధర్ బాబు కు వెన్నుపోటు పొడిచి నేడు రాజకీయ స్వలాభం కోసం అజాతశత్రువు శ్రీపాద రావు విగ్రహాలను ధ్వంసం చేస్తానని ప్రకటించడం సిగ్గుచేటని తెలిపారు. మంథని నియోజకవర్గం లో నడి రోడ్డుపై జరిగిన లాయర్ దంపతుల హత్య కేసు సుప్రీంకోర్టు సిబిఐ విచారణ చేపట్టాలని తీర్పు ఇవ్వడం తో మతిభ్రమించిమాట్లాడుతున్నావని,ప్రత్యక్షంగా పరోక్షంగా మంథని నియోజకవర్గం లో పలువురి దళితుల హత్యలకు కారణమైన పుట్ట మధు మా నాయకులు శ్రీపాద రావు గురించి పదే పదే నోటికి వచ్చినట్లు మాట్లాడితే సహించేది లేదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పంతకాని తిరుమల సమ్మయ్య ఈజీఎస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దండ్రు రమేష్ మంథని నియోజకవర్గ డివిజన్ యూత్ అధ్యక్షులు చీమల సందీప్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చిటూరు మహేష్ గౌడ్, కాటారం మహిళ మండల అధ్యక్షురాలు జాడి మహేశ్వరి జిల్లా ప్రధాన కార్యదర్శి కుంభం స్వప్న రమేష్ మలహర్ మండల అధ్యక్షులు రాజయ్య మల్హార్ మండల్ మహిళా అధ్యక్షురాలు రాజక్క మహాదేవపూర్ మహిళ మండల అధ్యక్షురాలు రాణి భాయ్ కాటారం మండలం సర్పంచుల ఫోరం అధ్యక్షులు తెప్పల దేవేందర్ రెడ్డి సర్పంచ్ అంగజాల అశోక్,ఎంపీటీసీ కోసరి భాస్కర్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో తదితరులు పాల్గొన్నారు అధ్యక్షురాలు జాడి మహేశ్వరి జిల్లా ప్రధాన కార్యదర్శి కుంభం స్వప్న రమేష్ మలహర్ మండల అధ్యక్షులు రాజయ్య మల్హార్ మండల్ మహిళా అధ్యక్షురాలు రాజక్క మహాదే వపూర్ మహిళ మండల అధ్యక్షురాలు రాణి భాయ్ కాటారం మండలం సర్ప ంచుల ఫోరం అధ్యక్షులు తెప్పల దేవేందర్ రెడ్డి మాజీ సర్పంచ్ అంగజాల అశోక్, ఎంపీటీసీ కోసరి భాస్కర్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జిల్లాస్థాయి కృత్యమేలను సందర్శించిన కలెక్టర్



**వరంగల్ ప్రతినిధి, సెప్టెంబర్ 16(జనంసాక్షి):** జిల్లాస్థాయి కృత్యమేల ప్రభుత్వ ఉన్నత పాఠశాల శంభునిపేట ఆవరణలో నిర్వహించిన కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా సందర్శించినారు. మంగళవారం 13 మండల స్థాయిలో ఎంపిక కాబడి జిల్లా స్థాయికి వచ్చినటువంటి 130 టిఎల్ఎం లను పరిశీలించినారు. ఒక్కొక్క టి ఎల్ ఎం పాఠశాల స్థాయిలో ఏ విధంగా విద్యార్థులకు అమలు పరుస్తారో వాటి ద్వారా పిల్లల సామర్థ్యాలను ఏ విధంగా అభివృద్ధి పరుస్తారో ఉపాధ్యాయులతో చర్చించి సంతృప్తిని వ్యక్తపంచడం జరిగింది. అదేవిధంగా ఈ కృత్యాలను పాఠశాల స్థాయిలో అమలుపరిచి ప్రతి విద్యార్థి చదవడం, రాయడంలో ముందంజలో ఉండేటట్టు కృషి చేయాలన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారి రంగయ్య నాయుడు, అకాడమిక్ మోనిటరింగ్ అధికారియు సుజన్ తేజ సంయుక్తంగా మాట్లాడుతూ పాఠశాల స్థాయిలో అభ్యసన బోధనలో టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ ఉపయోగించి విద్యార్థులలో సబ్జెక్టుకు సంబంధించిన సామర్థ్యాలను అలాగే అభ్యసన ఫలితాలు రాబట్టే విధంగా ఉపాధ్యాయులు బోధించాలని అన్నారు. ఈరోజు ప్రదర్శించిన కృత్యాల ద్వారా పిల్లలలో సామర్థ్యాలను సాధించడానికి సులువుగా ఉపయోగపడతాయని కావున వీటిని తరగతి బోధనలో ఉపయోగించుకోవాలని సూచించారు. జిల్లాస్థాయి కృత్యమేళాలో 130 అంశాలు ప్రదర్శించగా అందులో నుండి ఎనిమిదింటిని రాష్ట్రస్థాయికి ఎంపిక చేయడం జరిగింది. అందులో భాగ్యలక్ష్మి జిపిఎస్ కరీమాబాద్, ఎం స్వాతి ఎంపీపీ ఎస్ రాయపర్తి, డి ఉమా కుమారి జిపిఎస్ కరిమాబాద్, ఎస్ భావన యుపిఎస్ పల్లార్ గూడ, సిహెచ్ రామకృష్ణ పిఎస్ స్వామి రావు పల్లి, ఎన్ రత్న సింధు యుపిఎస్ బాపూనగర్, ఏ మౌనిక పిఎస్ మైలారం, సయ్యద్ అష్రఫ్ హుస్సేన్ వీరిని సర్టిఫికెట్, మెమెంటో తో గౌరవ డిఈఓ మరియు ఏఎమ్ఓ, సత్కరించి రాష్ట్రస్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచి వరంగల్ జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిఎల్ఎం కన్వీనర్ శ్రీ కొర్ర సారయ్య గారు, డిసీబీ కార్యదర్శి గారే కృష్ణమూర్తి, కిలా వరంగల్ ఎంఈఓ ప్రసాద్, స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శారదాబాయి, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు పాపమ్మ, జ్యోతి, లక్ష్మయ్య, రామకృష్ణారెడ్డి, వెంకటేశ్వరరావు మరియు స్టేట్ రిసోర్స్ గ్రూప్ సభ్యులు చక్రవర్తుల శ్రీనివాస్, కృష్ణారెడ్డి, ఏవిఆర్ చార్యులు, డాక్టర్ బొమ్మెర కుమారస్వామి, తాబేలు శ్రీధర్ గౌడ్ పాల్గొన్నారు.

# యూరియా కొరతను నివారించాలి

- పంట నష్టపరిహారం వెంటనే చెల్లించాలి
- తెలంగాణ రైతు సంఘం డిమాండ్




**ఏటూరునాగారం,సెప్టెంబర్ 16(జనంసాక్షి):** తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి అనంతరం డిప్యూటీ తాసిల్దార్ రాహుల్ కి మెమోరాండం సమర్పించారు. అనంతరం తెలంగాణ రైతు సంఘం మండల అధ్యక్షుడు వడకాపురం సారయ్య. సిఐటియు జిల్లా అధ్యక్షుడు అధ్యక్షుడు ఎండి దావూద్ సంఘీభావం తెలియజేస్తూ సారయ్య, దావూద్ లు సంయుక్తంగా మాట్లాడుతూ, యూరియా సమస్యతో రైతులు అవస్థలు పడుతున్నారని ఇప్పటికే కొంతమంది రైతులు యూరియా వేయడం ఆలస్యం కారణంగా పంటల ఉత్పత్తులు దెబ్బతిని రైతులు భారీగా నష్టపోతారని పెట్టిన పెట్టుబడులు కూడా రాని పరిస్థితి ఏర్పడుతుందని పేర్కొన్నారు. ఈ సమస్యతో వ్యవసాయ పనులు మానేసి ఎరువుల షాపు చుట్టూ తిండి తిప్పలు లేకుండా ప్రదక్షణలు చేస్తూ పొద్దుందాక లైన్లలో నిలబడి విసికి వేసారిపోయి కొన్నిచోట్ల మహిళలు ఓపిక లేక ఒకరిని ఒకరు తిట్టుకొని కొట్టుకున్న పరిస్థితి కూడా చూస్తున్నామని ఈ విధంగా రైతులు అవస్థలు పడుతున్నారని వెంటనే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో రైతులకు యూరియా అందించాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా ఈ సంవత్సరం రబీలో వడగండ్ల వానతో పెద్ద ఎత్తున వేలాది ఎకరాల్లో పంట నష్టం 50 నుండి 80 శాతం వరకు నష్టం జరిగిందని రైతులకు పెట్టుబడులు కూడా రాలేదని ప్రభుత్వం స్పందించి నష్టపరిహారం ఇస్తామని పేర్కొని జిల్లాలో 2993 ఎకరాలు ఐదు కోట్ల 72 లక్షలు మంజూరు అయినాయని పేర్కొన్నారు. అయినా రైతుల ఖాతాలో నేటికీ జమ కాలేదని వెంటనే రైతుల ఖాతాలో జమ చేయాలని డిమాండ్ చేశారు. యాసింగి సన్న ధాన్యానికి బోనస్ ఇవ్వలేదని అదేవిధంగా రుణమాఫీ కూడా ప్రశ్నార్థకంగానే ఉందని. వెంటనే ఇవ్వాలని లేని ఎడల రైతు సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎండి యాకూబ్, ఎర్రల నారాయణ, ఎస్కె కాశీ, కొండమల్ల రంగయ్య, నాయిని కృష్ణ, రెడ్డి వెంకట్ రెడ్డి, దడిగల నరసింహులు, ఎస్కే యాకూబ్ తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుండి గిరిజన సంక్షేమశాఖ డైలీవేజ్ వర్కర్ల సమ్మె

- పెండింగ్ జీతాలు ,సమాన పనికి సమాన జీతం చెల్లించాలి
- గిరిజన హాస్టల్ వర్కర్లకు టైం స్కెల్ ఇవ్వాలని డిమాండ్
- జేఏసీ నాయకులు దుంపల రంజిత్ కుమార్, మధునమ్మ



**మంచిర్యాల ప్రతినిధి సెప్టెంబర్ 16, (జనంసాక్షి):** తెలంగాణ గిరిజన ఆశ్రమ పాఠశాలలో హాస్టల్ వర్కర్స్ డైలీ వైస్ వర్కర్స్ యూనియన్ జేఏసీ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా మంగళవారం రోజున జేఏసీ ఆధ్వర్యంలో నస్పూర్ కలెక్టరేట్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం చేపట్టారు జిల్లా కలెక్టర్ కార్యాలయం , జిల్లా డిటిడివో కార్యాలయ కు జేఏసీ నాయకులు బుధవారం నుండి సమ్మె చేస్తున్నామని నోటిసులు అందజేశారు. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు దుంపల రంజిత్ కుమార్ , కొడుప మధునమ్మ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో గిరిజన సంక్షేమ శాఖ పరిధిలోని ఆశ్రమ పాఠశాలలు, హాస్టళ్లో సుమారు 3,070 మంది డైలీవేజ్, కాంటినిజెంట్, పార్ట్ టైమ్ తదితర పేర్లతో గత 35 సం౹౹లుగా పనిచేస్తున్నారు. వీరందరూ గత అనేక సంవత్సరాలుగా పర్మినెంట్ కోసం పోరాడుతున్నారు. వారిని పర్మినెంట్ చేయకపోగా ప్రస్తుతం వారి వేతనాలకు తగ్గించారు. వారిని ఔట్ సోర్సింగ్ లోకి మార్చే ప్రయత్నం చేస్తున్నారని . ఫలితంగా వారు హక్కులను కోల్పోయే ప్రమాదం ఉందని పేర్కొన్నారు.ఈనేపథ్యంలో తెలంగాణ రాష్ట్రంలో గిరిజన సంక్షేమశాఖ పరిధిలోని ఆశ్రమ పాఠశాలలు , హాస్టళ్లో పనిచేస్తున్న డైలీవేజ్, కాంటినిజెంట్, పార్ట్ టైమ్ వర్కర్లందరిని పర్మినెంట్ టైంస్కేల్ చేయాలని, జి.ఒ 64 అమలు నిలిపివేసి పాతపద్ధతిలో జిల్లాకలెక్టర్ గెజిట్ ప్రకారం వేతేనాలను చెల్లించాలని , పెండింగ్ వేతనాలు చెల్లించాలని కోరుతూ 17.09.2025 నుండి నిరవదిక సమ్మె చేస్తున్నామని పేర్కొన్నారు . ఈ నేపద్యంలో డైలీవేజ్ వర్కర్ల న్యాయమైన సమ్మెకు మద్దతు ఇవ్వాలని,కోరారు . ఈ కార్యక్రమంలో చల్లూరి దేవదాస్ సీఐటీయూ జిల్లా నాయకులు,భీమయ్య,భీంరావు, లక్ష్మణ్, లక్ష్మి,భాగ్య, సత్తక్క, లలిత సంధ్య శకుంతల తదితరులు హాస్టల్ వర్కర్స్ పాల్గొన్నారు.

# పులుసం పురుషోత్తం కు ఆర్థిక సాయం అందజేసిన బిఆర్ఎస్ నాయకులు

- ఇచ్చిన మాట నిలబెట్టుకున్న గొప్ప నాయకుడు కేటీఆర్



**ములుగు ప్రతినిధి - తాడ్వాయి,సెప్టెంబర్ 16(జనంసాక్షి):** ములుగు జిల్లా తాడ్వాయి మండలం పంబపూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు పులుసం పురుషోత్తము కు ఇటీవల కాలంలో నిమ్స్ హాస్పటల్లో లివర్ ట్రాన్స్ ప్లాంటేషన్ సర్జరీ జరిగినది ఆ విషయాన్ని తెలుసుకున్న ములుగు బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు పరామర్శించిన సందర్భంలో బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కి ఫోన్ ద్వారా పులుసం పురుషోత్తం ఆరోగ్యం గురించి కాకులమర్రి లక్ష్మణ్ బాబు చెప్పడంతో ఫోన్ ద్వారా పులుసం పురుషోత్తమని పరామర్శించి ఆరోగ్యం జాగ్రత్తగా చూసుకోవాలని బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని తన వంతు సహాయాన్ని చేస్తానని ఆరోజు ఇచ్చిన మాట ప్రకారంగా ఈరోజు 5 లక్షల రూపాయలను ఆర్థిక సహాయం గా జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు లక్ష్మణ్ బాబు ద్వారా కేటీఆర్ పంపించడం జరిగింది. ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాకులమారి లక్ష్మణ్ బాబు చేతుల మీదుగా 5,00,000 రూపాయలను పులుసం పురుషోత్తం కుటుంబానికి అందజేయడం జరిగింది. జిల్లా పార్టీ అధ్యక్షుడు లక్ష్మణ్ బాబు మాట్లాడుతూ, బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కార్యకర్తలను కాపాడుకోవడంలో ఎప్పుడూ ముందడుగులోనే ఉంటారని వారి స్ఫూర్తితో మనం కూడా ప్రతి ఒక్కరం బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తకి ఏ ఆపద వచ్చినా ముందుండి సహాయ సహకారాలు అందించాలని అన్నారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మణ్ బాబు కేటీఆర్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. పులుసం పురుషోత్తం సరోజన మాట్లాడుతూ, మాకు ఆరోగ్యం బాగోలేనప్పటి నుండి ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మణ్ బాబు ఒక కుటుంబ సభ్యుడి లెక్క ప్రతి విషయాన్ని తెలుసుకొని ఒక దేవుడు లెక్క మాకు అండగా ఉండి ఎప్పటికప్పుడు ఆర్థిక సహాయాన్ని అందించి పురుషోత్తం ఆరోగ్యంగా కోలుకోవటానికి అన్ని విధాల సహకరించడమే కాకుండా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కి విషయాన్ని తెలియజేయడం, మాతో మాట్లాడి మాకు ఆర్థిక సహాయాన్ని అందించినందుకు కేటీఆర్ కి శిరస్సు వంచి నమస్కరిస్తున్నాం. లక్ష్మణ్ బాబు కు జీవితాంతం రుణపడి ఉంటామని ఈ సందర్భంగా పులుసుం పురుషోత్తం సరోజన అన్నారు. మాకు ఆరోగ్యం బాగోలేనప్పుడు సహకరించిన ప్రతి ఒక్కరికి ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు పోరిక గోవింద్ నాయక్, తుమ్మ మల్లారెడ్డి, తాటి కృష్ణయ్య, కాకులమర్రి ప్రదీప్ రావు, దుర్గం రమణయ్య, తాడూరి రఘు, కొమరం ధనలక్ష్మి, తాడ్వాయి మండల అధ్యక్షుడు దండగుల మల్లయ్య, మాజీ జెడ్పిటిసి రామసహాయం శ్రీనివాస్ రెడ్డి, సకినాల భవాని, ఆత్మ చైర్మన్ దుర్గం రమణయ్య, మాజీ మండల అధ్యక్షులు దిద్ది మోహన్ రావు, కుడుముల లక్ష్మీనారాయణ మరియు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గోవుల సంరక్షణతో పర్యావరణ చైతన్యం సాధ్యం

- మండల గో ప్రముఖ్ కట్కూరి తిరుపతి రెడ్డి
- వైష్ణవ టకురా ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు మండల స్థాయి అవగాహన పోటీలు



**గణపురం, సెప్టెంబర్ 16 (జనంసాక్షి):** గోవుల సంరక్షణ ద్వారా భూసారం సంరక్షణ, కాలుష్య నియంత్రణతో పాటు పర్యావరణ చైతన్యం సాధ్యమవుతుందని మండల గో ప్రముఖ్ కట్కూరి తిరుపతి రెడ్డి తెలిపారు. వైష్ణవ టకురా ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం గణపురంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులకు 'గోవు - పర్యావరణ పరిరక్షణలో శాస్త్రీయ విజ్ఞానం' అనే అంశంపై మండల స్థాయి అవగాహన పోటీలలను జిల్లా గో ప్రముఖ్ సదాశివరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా మండల గో ప్రముఖ్ తిరుపతి రెడ్డి మాట్లాడుతూ, గోవుల సాంస్కృతిక, శాస్త్రీయ, పర్యావరణ ప్రాముఖ్యతను విద్యార్థులకు తెలియజేయడం ద్వారా వారిలో పర్యావరణ స్పృహను పెంపొందించడమే ఈ కార్యక్రమం లక్ష్యమని పేర్కొన్నారు. గణపురం ఉన్నత పాఠశాల హెచ్ఎం దేసు సతీష్ కుమార్ మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాలు విద్యార్థులలో సృజనాత్మకత, శాస్త్రీయ దృక్పథాన్ని ప్రోత్సహి స్తాయని, గోవుల పట్ల గౌరవం, పర్యావరణ సంరక్షణ బాధ్యతను విద్యార్థులు గుర్తించేలా చేస్తాయని అన్నారు.సుమారు వెయ్యి మంది విద్యార్థులు ఈ పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్నట్లు నిర్వాహకులు తెలిపారు. విజేతలైన విద్యార్థు లను జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక చేసి, వారికి ప్రశంసా పత్రాలు, బహుమ తులు అందజేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థు లు పాల్గొన్నారు.

## కభేళకు పశువులను రవాణా చేస్తున్న లారీ పట్టివేత

**బోథ్, సెప్టెంబర్ 16(జనంసాక్షి):** సొనల మండలంలో ఘన్పూర్ చెక్ పోస్ట్ వద్ద మంగళవారం అక్రమంగా 33 ఎద్దులను తరలిస్తున్న లారీని పట్టుకున్నట్లు బోథ్ ఎస్సై శ్రీ సాయి తెలిపారు..ఆయన తెలిపిన వివరాల మేరకు రవ్వజియ , లారీ డ్రైవర్ జావేద్ నాగ్పూర్ లోని 33 ఎద్దులను విక్రయించి శంషాబాద్ లోని కభేళనికి తరలిస్తుండగా ఘన్పూర్ చెక్పోస్ట్ వద్ద పట్టుకొని కేసు నమోదు చేసినట్లు తెలిపారు..అనంతరం ఎద్దులను ఇచోడ గోశాలకు తరలించినట్లు తెలిపారు.

## 69వ మండల స్థాయి స్కూల్ గేమ్స్ ఎంపికలు

- మరిపెడ ఎంఈవో అనితాదేని



**మరిపెడ సెప్టెంబర్ 16(జనంసాక్షి) :** మరిపెడ ఎంఈవో అనితాదేని ఆదే శాల మేరకు మండల కేంద్రంలోని మరిపెడ ప్రభుత్వ పాఠశాల మైదానంలో ఈ నెల 19న మండల స్థాయి ఎస్.జీ.ఎఫ్ క్రీడలను నిర్వహించనున్నట్లు జెడ్పిహెచ్ఎస్ మరిపెడ పీడీ జె. రాజకుమారి తెలిపారు. మంగళవారం రోజున విలేకరులతో మాట్లాడుతూ 14. 17. ఏళ్ళ విభాగంలో వేర్వేరుగా బాలబాలికలకు కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ క్రీడలను నిర్వహించనున్నట్లు తెలి పారు. ఇక్కడ ప్రతిభ కన బర్చిన వారిని జోనల్ స్థాయి పోటీలకు ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. క్రీడాకారుల వెంట తప్పనిసరిగా ఆధార్ కార్డు జిరా క్స్ మరియు పాఠశాల నుండి స్టడీ సర్టిఫికేట్ తీసుకొని రావాలని పాఠశాల ఫిజికల్ డైరెక్టర్లు,పి,ఈ,టి లు ఉదయం 9.30 గంటలకు మరిపెడ ప్రాంగణంలోకి రాగలరు.

## జిల్లా పోలీస్ ఆధ్వర్యంలో రహదారుల మరమత్తు




**మహబూబాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 16(జనంసాక్షి):** మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఆదేశాల మేరకు ప్రమాదల నివారణకు రోడ్ల పై గుంతలు మరియు పిచ్చి మొక్కలను పోలీస్ అధికారులు తొలగించారు. మహబూబాబాద్ జిల్లా పరిధిలోనీ ఈదులపూసపల్లి, గుర్రాల గుట్ట ప్రధాన రహదారుల్లో ఏర్పడిన పగుళ్లు, గుంతలను మట్టితో పూడ్చి, రోడ్డు ఇరువైపులా పెరిగి అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మలను, మొక్కలను తొలగించిడం జరిగింది. జాతీయ ప్రధాన రహదారిపై ఏర్పడిన గుంతలు ప్రమాదాలకు నిలయంగా మారడం తో మహబూబాబాద్ జిల్లా పోలీస్ యంత్రాంగం రంగంలోకి దిగి గుంతలు పుడ్చే కార్యక్రమం నిర్వహించారు. మహబూబాబాద్ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సరవయ్య, ఎస్. ఐ నరేష్ మరియు బ్లూకోట్ సిబ్బంది పాల్గొన్నారు.

## బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించిన

## - ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

**పెద్దవంగర సెప్టెంబర్ 16(జనంసాక్షి):** కార్యకర్తలకు అండగా ఉంటానని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలో పోచారం గ్రామానికి చెందిన స్థానిక మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు బానోత్ సీతారాం నాయక్, తల్లి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు.వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. తరువాత బానోత్ సీతారాం నాయక్ ను పరామర్శించారు. వారి వెంట మండల అధ్యక్షుడు ముద్దసాని సురేష్, సంకెపల్లి రవీందర్ రెడ్డి, బండారి వెంకన్న, బానోతు గోపాల్ నాయక్, ముత్తినేని శ్రీనివాస్, ఎండి జానీ, బానోతు వెంకన్న, పొడిశెట్టి సైదులు, దాసరి శ్రీనివాస్, మహేష్, ఓరుగంటి సతీష్, యాకయ్య, రమేష్, ఉన్నారు.



# స్వస్థ నారి-సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం పై అవగాహన సదస్సు



**మరిపెడ సెప్టెంబర్ 16 (జనంసాక్షి)**ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో డాక్టర్ రవి ఆధ్వర్యంలో 'స్వస్థ నారి–సశక్త్ పరివార్ అభియాన్'.. అనే కార్యక్రమం పై మంగళవారం వైద్య సిబ్బందికి అవగాహన కలిపించారు. ప్రధాని మోదీ పుట్టినరోజున 'స్వస్థ నారి–సశక్త్ పరివార్ అభియాన్'.. కేంద్ర ప్రభుత్వం మహిళల ఆరోగ్య పరిరక్షణను మెరుగుపరచడం, మెరుగైన వైద్య సేవల ద్వారా కుటుంబాలను, దేశాన్ని బలవంతం చేయడం అనే దృఢమైన లక్ష్యంతో 'స్వస్థ్ నారీ – సశక్త్ పరివార్ అభియాన్' ను రూపొందించింది. ఈ కార్యక్రమాన్ని ప్రధాని నరేంద్ర మోదీ ఈ నెల 17న ఇందౌర్‌లో ప్రారంభించనున్నారు. ఈ కార్యక్రమాన్ని ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అక్టోబరు 2 వరకు దేశ వ్యాప్తంగా విజయవంతంగా నిర్వహించనున్నారు. రేపు మన మరిపెడ లో స్థానిక ఏమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టర్ రాంచంద్రు నాయక్ ప్రారంభం చేస్తారనితెలిపారు. డాక్టర్ రవి మాట్లాడు తూ ప్రతి ఆరోగ్య కేంద్రం పరిధిలోఅవగాహన సదస్సులుకార్యక్రమంలో భాగంగా ఆయుష్మాన్ మందిరాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, పట్టణ ఆరోగ్య కేంద్రాలు, సామాజిక ఆరోగ్య కేంద్రాలు, వైద్య శిబిరాలు, అలాగే అవగాహనసదస్సులు నిర్వహించబడి, ప్రజలకు మరింత చేరువగా ఆరోగ్య సేవలు అందజేయబడతాయి. ఆరోగ్య శిబిరాల్లో పొందిన సేవల వివరాలను ఆన్‌లైన్‌లో సమయానుసారంగా నమోదు చేయాలని సూచించారు. వైద్య శిబిరాల్లో ఏర్పాటు చేస్తారు. ప్రసూతి, చిన్న పిల్లలు, కంటి, ఈఎన్టీ, దంత, సైకియాట్రీ, డెర్మటాలజీ రంగాల్లో వైద్య సేవలు అందించబడతాయి. హిమోగ్లోబిన్ స్థాయి, రక్తపోటు, మధుమేహం, క్యాన్సర్, టీబీ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహిస్తారు. గర్భిణి మహిళలకు వివిధ ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, చిన్నారులకు అవసరమైన టీకాలు అందజేస్తారు. రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేయడం జరుగుతుంది. పౌష్టికాహారం ప్రాధాన్యతను గురించి ప్రజలకు అవగాహన కల్పించబడుతుంది. గిరిజన ప్రాంతాల్లో సికిల్ సెల్ ఎనీమియా పరీక్షలు నిర్వహించి, పరీక్షల ఫలితాల ఆధారంగా కార్డులు జారీచేస్తారు. ఆయుష్మాన్ భారత్ ప్రధాన మంత్రి జన ఆరోగ్య యోజన కార్డులు జారీ చేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమం లో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ కమల, పి హెచ్ ఎన్ ఓ మంగమ్మ, సూపెర్వైసోర్ కృష్ణ, సుదర్శన్, ఆచార్యులు, లక్ష్మి కుమారి, మాధవి, పల్లె దవాఖాన సిబ్బంది సిరి, ఝాన్సీ, సాయిశ్రీ, ఉపేంద్ర, సౌజన్య, తరిణి, ఏ,ఎన్,ఎం లు తదితరులు పాల్గొన్నారు

# ఆర్టీసీ బీసీ ఉద్యోగుల సంఘం తొర్రూర్ డిపో నూతన కమిటీ ఎన్నిక

**డిపో అధ్యక్షులుగా గన్నోజు శ్రీలత, సెక్రటరీగా శనిగరం వెంకన్న**



**తొర్రూరు, సెప్టెంబర్ 16 (జనం సాక్షి)**ఆర్టీసీ బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం తొర్రూర్ డిపో అధ్యక్షులుగా గన్నోజు శ్రీలత, సెక్రటరీగా శనిగరం వెంకన్న ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు ఆర్టీసీ బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా రీజినల్ అధ్యక్షుడు గొలనకొండ వేణు, కార్యదర్శి మాదారపు సాంబయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ బండారి శ్రీనివాస్ ఆధ్వర్యంలో మంగళవారం రోజు స్థానిక తొర్రూరు పట్టణంలో ఎన్నికలు జరిగాయి. ముఖ్య సలహాదారులుగా టీఐ శ్రీ సుదగాని మల్లికార్జున్, ఏడీసీలు దీకొండ వెంకటయ్య, బండారి వీరస్వామి, ఎం కే. రావు, గడ్డల రమేష్, డిపో అధ్యక్షులుగా కండక్టర్ గన్నోజు శ్రీలత, సెక్రటరీగా డ్రైవర్ శనిగరం వెంకన్నను వరంగల్ రీజియన్ జిల్లా కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఈ. నిరంజన్ ఆదేశానుసారం హర్షాధ్వనుల మధ్య ప్రకటించింది. వర్కింగ్ ప్రెసిడెంట్ గా చిట్యాల వనజ, వర్దెల్లి యాకయ్య, ఉపాధ్యక్షులుగా సింగారపు యాకన్న, చింతం రమేష్ కుమార్, గ్యారేజీ సెక్రటరీగా గట్టు భాస్కర్, జాయింట్ సెక్రటరీలు రావుల సత్తయ్య, పసులేటి నిర్మల, ఆర్గనైజింగ్ సెక్రటరీలు శ్రీరాముల స్వప్న, మేడి రాజు, సహాయ కార్యదర్శి టి. ధనుంజయ్, ప్రచార కార్యదర్శి ఆర్. కవిత, మీడియా కార్యదర్శి మారిపెల్లి గోపి, కోశాధికారి కమ్మగాని సంపత్ కుమార్ మరియు కమిటీ మెంబర్లుగా ఎం. వెంకన్న, జేకే. చారీ, ఏ. రవీందర్, జి. ఉమ, వి. రాజేశ్వరి, ఏ. విశ్వతేజ, కే. అరవిండ్, జే. మాధవి, ఎన్. సతీష్, పి. సుధీర్ తదితరులు ఎన్నికైనట్లు వేణు, సాంబయ్య తెలిపారు. ఈ సందర్భంగా తొర్రూర్ డిపో బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం నూతన కమిటీ ఎన్నిక సందర్భంగా డిపో అధ్యక్ష, కార్యదర్శులు శ్రీలత, వెంకన్న మాట్లాడుతూ... మాపై ఎంతో నమ్మకం ఉంచి ఆర్టీసీ బీసీ సంఘం తొర్రూరు డిపో అధ్యక్ష, కార్యదర్శులుగా ఏకగ్రీవంగా నియమించిన వరంగల్ ఉమ్మడి జిల్లా రీజియన్ అధ్యక్షుడు గొలనకొండ వేణు, వర్కింగ్ ప్రెసిడెంట్ బండారి శ్రీనివాస్, కార్యదర్శి మాదారపు సాంబయ్యకు మరియు డిపో బీసీ ఉద్యోగులకు వారు కృతజ్ఞతలు తెలియజేశారు. ఆర్టీసీ బీసీ ఉద్యోగుల సంక్షేమం కోసం, అభ్యున్నతి కోసం, కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కొరకు నిరంతరం కృషి చేస్తామని, మాపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయమని వారన్నారు. స్థానిక ఎన్నికలకు ముందే ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలని రీజియన్ అధ్యక్షుడు గొలనకొండ వేణు, వర్కింగ్ ప్రెసిడెంట్ బండారి శ్రీనివాస్, కార్యదర్శి సాంబయ్య ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పునరుద్ఘటించారు. ఈ కార్యక్రమంలో బొడిగె రాజు తొర్రూరు డిపో బీసీ ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గాంధీజీ లక్ష విగ్రహాల వాల్పోస్టర్ ఆవిష్కరణ

పాలకుర్తి, సెప్టెంబర్ 16(జనంసాక్షి) హైదరాబాద్ లో అక్టోబరు 10 నుంచి 13 తేదిల్లో నిర్వహించే గాంధీజీ లక్ష విగ్రహాల ప్రదర్శన వాల్ పోస్టర్ను మంగళవారం మండల కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఝాన్సీరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి మాట్లాడుతూ హైదరాబాద్ లోని ఎల్బీనగర్ లో అక్టోబరు నెలలో 10 నుంచి 13 తేది వరకు గాంధీజీ లక్ష విగ్రహాల ప్రదర్శన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. గాంధీజీ చూపిన అహింసా మార్గమే మానవాళికి శరణమన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ కోఆర్డినేటర్ పులి అనిల్, డాంధీ గ్లోబల్ ఫ్యామిలీ చైర్మన్ రాజేందర్రెడ్డి, ఆ సంస్థ సభ్యులు ప్రశాంత్ తదితరులు ఉన్నారు.



## రహదారుల మరమ్మత్తు చేసిన కురవి పోలీస్



**కురవి, సెప్టెంబర్ 16(జనం సాక్షి):**మహబూబాబాద్ జిల్లా కురవి మండల పరిధిలోని అనేక రోడ్లు ఇటీవల కురిసిన భారీ వర్షాలతో గుంటలమయం అవడంతో రోడ్డు ప్రమాదాలు సంబవిస్తున్న నేపథ్యంలో కురవి ఎస్సై గండ్రాతి సతీష్ తన సిబ్బందితో గుంతలను గ్రావెల్ మట్టితో పూడ్చే కార్యక్రమం చేపట్టి సొంతంగా తానే పార పట్టి మట్టిని నింపుతూ చదును చేయడంతో పలువురిని ఆలోచింపజేసింది. ఎవరో వస్తారు ఏదో చేస్తారు అని ఎదురుచూడకుండా ప్రజల సంక్షేమం కోసం ఆలోచించే ఇలాంటి ఎస్సై ఆదర్శం అని, ఇటీవల యూరియా సమస్యపై ప్రజలతో మమేకమై రైతుల సమస్యలు తీర్చిన మా జిల్లా ఎస్పీ రాం నాథ్ కేకన్ ఆదేశాలతో మా మండల ఎస్సై సతీష్ ఈ గొప్ప కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం ఎంతో అభినందించాల్సిన విషయం అని స్థానికులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

# దోపిడిని ఎండగట్టిన వీర వనిత చాకలి ఐలమ్మ

## సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి దుండి వీరన్న



**మరిపెడ సెప్టెంబర్ 16 (జనంసాక్షి)**తెలంగాణ రైతంగ సాయుధ పోరాటంలో సాకలి ఐలమ్మ నిర్వహించిన పాత్ర మహా అద్భుతం భూస్వాముల దోపిడీ విధానాలపై గలమెత్తి తిరుగుబాటు జండా ఎగరవేసిన విప్లవ నారీ చాకలి ఐలమ్మ అని అన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల్లో భాగంగా చాకలి ఐలమ్మ కు మంగళవారం మరిపెడ పట్టణ కేంద్రంలో హమాలి వర్కర్స్ యూనియన్ మరియు స్టెండర్ వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో ఆమెకి ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా వీరన్న మాట్లాడుతూ వ్యవసాయం చేసుకొని జీవిస్తున్న ఐలమ్మ కుటుంబం పై భూస్వాముల కన్ను పడింది. ఐలమ్మ పంట కోస్కరమ్మని భూస్వాములు తన గుండాలను ఐలమ్మ పై దాడికి తోలుతారు. ఆంధ్ర మహాసభ నాయకత్వంలో భూస్వాముల ఆగడాలను ఎదిరించి వారిని తరిమి కొట్టిన వీర వనిత ఐలమ్మ అన్నారు. గ్రామ %స్త్రలీజలీ% గ్రామసభలు ఏర్పాటు చేసి ప్రజల కోసం తన ఊపిరి ఉన్నంత కాలం పోరాడిన యోధురాలు చాకలి ఐలమ్మ అని కొనియాడారు. తెలంగాణ రైతంగ సాయుధ పోరాటంలో సంబంధంలేని బిజెపి ఆర్ఎస్ఎస్ లాంటి దుష్టశక్తులు ఇవ్వాలా మసిభూషి మారెడికాయ చేసే విధంగా వక్రీకరిస్తున్నారని వీరన్న ఎద్దేవ చేశారు. వాళ్ల తప్పుడు ప్రచారాన్ని ప్రజలు తిప్పి కొట్టాలని తెలంగాణ రైతంగ సాయుధ పోరాటం సాధించిన విజయాలను ప్రజలకు వివరించాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో కొండ ఉప్పలయ్య సురబోయిన బిక్షం మరిపెడ స్ట్రీట్ వండర్స్ నాయకులు షేక్ జానీ మియా లూనావత్ రమేష్ ఫేక్ సైదులు జ్యోతి వెంకన్న తదితరులు పాల్గొన్నారు

## రాష్ట్ర స్థాయి సైన్స్ సెమినార్‌కు ఎంపికైన యశ్వంత్



**ఏటూరునాగారం, సెప్టెంబర్ 16(జనంసాక్షి).**మండలం లోని రామన్నగూడెం జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న ముక్కెర యశ్వంత్ రాష్ట్రస్థాయి సైన్స్ సెమినార్ కు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కోయ్యడ మల్లయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మంగళవారం రోజున మోడల్ స్కూల్ చల్వాయి లో జిల్లా స్థాయిలో ఉన్నత పాఠశాలల విద్యార్థులకు జరిగిన సైన్స్ సెమినార్ పోటీలలో, జెడ్పీ హెచ్ఎస్ రామన్నగూడెం లో 9వ తరగతి చదువుతున్న యశ్వంత్ జిల్లా స్థాయిలో ప్రథమ బహుమతి గెలుచుకొని, రాష్ట్ర స్థాయికి ఎంపికైనాడని, ఈ సందర్భంగా ములుగు జిల్లా డిఇఒ సిధార్థ రెడ్డి, జిల్లా సైన్స్ ఆఫీసర్ జయదేవ్ ప్రశంసా పత్రం తో పాటు ఒక పెన్నును బహుకరించారన్నారు. ఈ సందర్భంగా గైడ్ టీచర్ జి శ్యామ్ సుందర్ రెడ్డి ని, విద్యార్థి యశ్వంత్ ను అభినందించారు.

## ఆరోగ్య మహిళ - శక్తివంతమైన కుటుంబ కార్యక్రమం



**ములుగు ప్రతినిధిసెప్టెంబర్ 16(జనంసాక్షి).**జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ దివాకర టీఎస్ అధ్యక్షతన "ఆరోగ్య మహిళ బిశక్తివంతమైన కుటుంబం" కార్యక్రమం సంబంధిత శాఖలతో సమన్వయ మీటింగ్ ను ఉద్దేశించి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మహిళా ఆరోగ్య కుటుంబమే ఆ కుటుంబ బలమని, మహిళల ఆరోగ్య సమస్యలను నివారించి ఆరోగ్య మహిళగా తీర్చిదిద్దడానికి ఈ కార్యక్రమము దోహదపడుతుందనీ తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో నిపుణులైన వైద్యులచే మహిళలకు ఆరోగ్య సమస్యల పట్ల స్క్రీనింగ్ చేస్తున్నామని ఈ కార్యక్రమం 17 సెప్టెంబర్ నుండి 2అక్టోబర్ వరకు" స్వస్థ–నారి స్వశక్తి పరివార్ అభియాన్" కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళలకు రక్తపోటు మధుమేహము గుండెపోటు పక్షవాతము కంటి చూపు దీర్ఘకాలిక కిడ్నీల సమస్య రక్తనాళాలు దెబ్బతినడం పాదాలకు పుల్లు రావడం తీవ్ర రక్తహీనతతో బాధపడడం కిషోర్ బాలికలకు వివరించడం పిల్లలకు వ్యాధి నిరోధక టీకాలు వేయడంతో పాటు రక్తదాన శిబిరాలను కూడా ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాలరావు మాట్లాడుతూ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలతో పాటు ఈ శిబిరాలు ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ సెంటర్లలో కూడా నిర్వహిస్తున్నామని, పంచాయతీరాజ్ శాఖ, స్త్రీ శిశు సంక్షేమ శాఖ, విద్యాశాఖ అధికారులు సమన్వయంతో నిర్వహిస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన ఆస్పత్రి సూపర్నెంట్ డాక్టర్ చంద్రశేఖర్, డి సి హెచ్ యస్ డాక్టర్ జగదీశ్వర్, జిల్లా ప్రోగ్రాం అధికారులు డాక్టర్ పవన్ కుమార్, డాక్టర్ శ్రీకాంత్, డాక్టర్ చంద్రకాంత్, డాక్టర్ రణధీర్, సిడిపిఓ లు, డిపిఓ, డీఈవో మొదలగు అధికారులు పాల్గొన్నారు.

## పాము కాటుతో మహిళ మృతి



**భీమదేవరపల్లి సెప్టెంబర్16 (జనం సాక్షి) :** పాము కాటుకు గురై మహిళ మృతి చెందిన సంఘటన భీమదేవరపల్లి మండలం కొత్తపల్లి గ్రామంలో మంగళవారం జరిగింది.ఎస్సై రాజు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. కమలాపూర్ మండలం దేశరాజ్‌పల్లి గ్రామానికి చెందిన లావుడియా రమేష్ భార్య కమల(35) కుటుంబం సంచారజాతికి చెందినది,వీరు కొత్తపల్లి గ్రామ శివారులో నివాసం ఉంటున్నారు. మంగళవారం తెల్లవారుజామున మూడు గంటల సమయంలో కమల పాము కాటుకు గురైంది. వెంటనే భర్త రమేష్ ఆమెను చికిత్స కోసం ములకనూరులోని సుధాకర్ హాస్పిటల్‌కు తరలించగా అక్కడ ప్రధమ చికిత్స అనంతరం వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందింది.కమలకు భర్త,ఇద్దరు కమార్తెలు,కుమారుడు ఉన్నారు.భర్త రమేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## కేశవాపూర్‌లో సీసీ కెమెరాల ఏర్పాటు

**సిఐ దారం సురేష్**



**ములుగు/ వెంకటాపూర్, సెప్టబర్16(జనం సాక్షి):** వెంకటాపూర్ మండలంలోని కేశవపూర్ గ్రామంలో సీసీ కెమెరాలు ములుగు సిఐ దారం సురేష్ చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది. కేశవపూర్ గ్రామ పెద్దలు ట్రాక్టర్ యూనియన్ మరియు వర్తక వ్యాపారస్తులు అదే విధంగా వివిధ ఉన్నత ఉద్యోగాలలో స్థిరపడిన కేశవపూర్ గ్రామ ఉద్యోగస్తులు మొదలైన వారి సహకారంతో ఇట్టి సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ములుగు సిఐ మాట్లాడుతూ సీసీ కెమెరాలు ఏర్పాటు చేయటంలో సహకరించిన అందరికీ కృతజ్ఞతలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో కేశవపూర్ గ్రామ పెద్దలతో పాటు వెంకటాపూర్ ఎస్ఐ చల్ల రాజు అదే విధంగా స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## పుట్ట మధుకర్ వ్యవహార శైలిని మార్చుకోవాలి

శ్రీపాద విగ్రహం ఏర్పాటుకు స్తూపం నిర్మాణంచేస్తే దానిపైన అంబేద్కర్ విగ్రహాన్ని పెట్టి అమో అవమానించింది నువ్వు కాదా నీవు అధికారంలోకి రాగానే స్వర్గీయ శ్రీపాద విగ్రహాలపై దాడి చేయించి నీ వక్ర బుద్ధిని బయట పెట్టావని రక్తము వంటిన నీ చేతులతో మహానీయుల విగ్రహాలను ఎలాపూల దండలు వేస్తావు నీపద్ధతిని మార్చుకోవాలని ఇకనైనా నీవు సభ్యత సంస్కారంతో ఉండాలని మహదేవపూర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు హెచ్చరించారు. ప్రెస్ మీట్ కార్యక్రమంలో. జిల్లా గ్రంథాలయ చైర్మన్ కోట రాజబాబు. సింగిల్ విండో చైర్మన్ చల్లా తిరుపతిరెడ్డి. మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అక్బర్ ఖాన్. మాజీ సింగల్ విండో చైర్మన్ వామన్ రావు. మాజీ ఎంపీటీసీ ఆకుతోట సుధాకర్. మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఈర్షద్. రామకృష్ణ. మైనార్టీ సెల్ అధ్యక్షులు అస్రార్ ఖరేష్. సీనియర్ నాయకులు కోట సమ్మయ్య. నల్ల బొగధర్మయ్య. కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు యూత్ నాయకులు పాల్గొన్నారు.

## ప్రతి కార్యకర్తకు అండగా ఉంటాం : వెంకట్ రెడ్డి



**మంగపేట సెప్టెంబర్ 16(జనంసాక్షి) :** కాంగ్రెస్ పార్టీ కోసం అహర్నిశలు పనిచేస్తున్నటువంటి ప్రతి కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటామని ఎల్లప్పుడు వారి కుటుంబానికి అండగా ఉంటామని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జిల్లా కార్యదర్శి మాసిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. మండలంలోని కోమటిపల్లి గ్రామానికి చెందిన చిల్ల సోమయ్య మంగళవారం అనారోగ్య సమస్యతో మృత్యువాత పడ్డారు. ఈ విషయం తెలుసుకున్న మాసిరెడ్డి వెంకటరెడ్డి మృతుడి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి తక్షణ సహాయం కింద 5 వేల రూపాయల నగదును కుటుంబ సభ్యులకు అందజేసి వారి కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటామని మాసిరెడ్డి వెంకటరెడ్డి భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో దామెర సారయ్య, మార్పుల దయాకర్ రెడ్డి, ఎర్రబాల నరసయ్య, బూర్గుల సతీష్, ఎండి పాషా, దామెర యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

## డిగ్రీ కళాశాల అతిథి అధ్యాపకుల ఆవేదన

అతిథి అధ్యాపకుల వేతనాలు తక్షణమే చెల్లించాలని విద్యార్థి సంఘాలు కోరుతున్నాయి.

**అతిథి అధ్యాపకుల సమస్యలు పరిష్కరించాలి : అతిథి అధ్యాపకుల సంఘం జిల్లా అధ్యక్షులు టి.సురేందర్**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, అతిథి అధ్యాపకులకు ఉద్యోగ భద్రత, ఆరోగ్య కార్డులు,50000 వేల వేతనం అందజేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనియెడల రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు.

## భూ సేకరణ కోసం రైతులు ఏవైనా అభ్యంతరాలుంటే తెలపాలి

అని వివరించారు. రైతులు ఈ సమావేశంలో తమ అభ్యంతరాలు, సందేహాలు అధికారులకు వ్యక్తపరిచారు. అధికారులు రైతులను నమ్మకంగా ఉంచి, భూసేకరణ ప్రక్రియ పారదర్శకంగా జరుగుతుందని హామి ఇచ్చారు.తాహశీల్దార్ రాజేష్ మాట్లాడుతూ నేడు బుధవారం రోజున తాహశీల్దార్ కార్యాలయంలో ముల్కనూర్, కొత్తకొండ, గట్లనర్సింగాపూర్ ఈ మూడు గ్రామాల రైతులతో గౌరవెల్లి ప్రాజెక్టు కెనాల్ నిర్మాణం కోసం చేపట్టిన భూసేకరణ పై అవార్డు ఎంక్వయిరీ సమావేశం నిర్వహిస్తామని తాహశీల్దార్ రాజేష్ తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక మండల తాహశీల్దార్ బి.రాజేష్,నాయబ్ తాహశీల్దార్ సూర్య ఏఈలు.సుధీర్ మహేందర్,రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు బి.శ్రీధర్, రాజు,ధరణి ఆపరేటర్ సాయిరాంతో పాటు రెవెన్యూ సిబ్బంది గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## జిల్లా కన్వీనర్ గా డాక్టర్. సాదు రోహిత్



**పరకాల,సెప్టెంబర్16 (జనం సాక్షి): :** ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ ఫిజియోథెరపిస్ట్ వరంగల్ జిల్లా కన్వీనర్ గా డాక్టర్. రోహిత్ సాదు ను ఎన్నుకున్నట్లు డాక్టర్. పూర్ణ చంద్రశేఖర్ అధికారికంగా ప్రకటించారు.ఎన్నిక కు ముఖ్య అతిథులుగా దక్షిణ జోన్ (సిఈసి)లీడర్ గా డాక్టర్ అంజని కుమార్, రాష్ట్రఅధ్యక్షుడు డాక్టర్ పూర్ణచంద్రశేఖర్, (ఐ ఏ పి)మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు డాక్టర్ అజయ్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన కన్వీనర్ గా ఎన్నికైన డాక్టర్ రోహిత్ సాదుకి, కమిటీ సభ్యులకు శాలువతో సన్మానం చేశారు.అనంతరం డాక్టర్ రోహిత్ సాదు మాట్లాడుతూనాపై నమ్మకంతో నన్ను ఎన్నుకున్నందుకు, విధులు సమర్థవంతంగా నిర్వహిస్తానని పేర్కొన్నారు. ఎన్నికకు సహకరించిన డాక్టర్లకు, సహచరులకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఎన్నికైన నూతన కమిటీ డాక్టర్లు రందీర్ మడిశెట్టి, సామ్రాట్, రామకృష్ణ నగేష్ బాబు, రాకేష్ మేకల, గంప శ్రీనాథ్, వెంకటేశ్వరరావు, హరీష్, వెంకన్న,ప్రవళిక,ఇమ్మడి మౌనిక, కిరణ్, శేఖర్ వంశీధర్, ఉమాశంకర్ వాసిర్ నిఖిల, మధు గౌడ్, సాయికుమార్, బాలక్రిష్ణ, ప్రీతి, కళ్యాణ్, షాజియా పాల్గొన్నారు.

## చర్లపల్లి పాఠశాలలో కళా ఉత్సవ్



**నడికూడ, సెప్టెంబర్ 16 (జనం సాక్షి):** నడికుడ మండలం చర్లపల్లి ప్రాథమిక పాఠశాలలో మంగళవారం రోజున పాఠశాల ప్రధానోపాధ్యాయులు అచ్చ సుదర్శన్ ఘనంగా కళా ఉత్సవ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ వేషాధారణలో విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు అచ్చ సుదర్శన్ మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను, కళలను బయటకు తీయడమే ఈ కళా ఉత్సవ్ యొక్క ముఖ్య ఉద్దేశమని అన్నారు. అనంతరం విద్యార్థులు లంబాడి నృత్యం చేసి ఉపాధ్యాయులను విద్యార్థులను ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయు లకావత్ దేవ కంచ రాజు కుమార్, మేకల సత్యపాల్, విద్యావాలంటీర్ నిడిగొండ అక్షయ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## స్నేహితుడి కుటుంబానికి అండగా నిలిచిన మిత్రులు

- **50 వేల రూపాయల ఆర్థిక సాయం...**



**మంగపేట సెప్టెంబర్ 16(జనంసాక్షి) :** మండలంలోని రమణక్కపేట గ్రామానికి చెందిన వీర్ల రామచందర్ రావు ఇటీవల అనారోగ్య సమస్యతో మరణించాడు. ఈ విషయం తెలుసుకున్న తన చిన్ననాటి పాఠశాల మిత్రులు 1987-1988 సంవత్సరంలో తనతో విద్యాభ్యాసంలో పదవ తరగతి పూర్తి చేసుకున్నటువంటి స్నేహితులు మంగళవారం రామచందర్ రావు నివాసానికి వెళ్లి ఆ కుటుంబ సభ్యులను ఓదార్చి. రామచందర్ రావు చిత్రపటానికి నివాళులర్పించారు . అనంతరం తోటి స్నేహితుని కుటుంబానికి మేమున్నామని భరోసాని కల్పించారు.

## క్రీడలు స్నేహభావాన్ని పెంపొందిస్తాయి...

- **నర్సంపేట మార్కెట్ చైర్మన్ పాలాయి శ్రీనివాస్...**
- **69వ ఎస్ జిఎఫ్ఐ జోనల్ స్థాయి క్రీడలు ప్రారంభం...**



చెన్నారావుపేట, సెప్టెంబర్ 16 (జనం సాక్షి): క్రీడలు స్నేహభావాన్ని పెంపొందిస్తాయని నర్సంపేట మార్కెట్ చైర్మన్ పాలాయి శ్రీనివాస్ అన్నారు. మంగళవారం చెన్నారావుపేట మండల కేంద్రంలోని సిద్ధార్థ గురుకుల హైస్కూల్లో 69వ ఎస్ జిఎఫ్ఐ చెన్నారావుపేట, నెక్కొండ జోనల్ స్థాయి కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ క్రీడా పోటీలను జిల్లా విద్యాశాఖ అధికారి రంగయ్య నాయుడుతో కలిసి ప్రారంభించారు. ముందుగా క్రీడా పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి క్రీడా పోటీలను ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు మానసికోల్లాసాన్ని పెంపొందిస్తాయన్నారు. అంతేకాక విద్యార్థుల దేహదారుఢ్యానికి క్రీడలు ఎంతగానో దోహదపడతాయని విద్యార్థుల్లో స్నేహభావాన్ని పెంపొందిస్తాయని అన్నారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల పట్ల ఆసక్తిని పెంపొందించుకోవాలని జోనల్ స్థాయిలోనే కాకుండా జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయి క్రీడా పోటీలలో రాణిస్తూ మంచి పేరు ప్రతిష్టలు సంపాదించుకోవాలని సూచించారు. అనంతరం నర్సంపేట మార్కెట్ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, క్రీడల బహుమతుల దాత తొగరు చెన్నారెడ్డిలను క్రీడల నిర్వహకులు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు.

## 49వ ఆవిర్భావ దినోత్సవాలను విజయవంతం చేయాలి

- **తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శి పుల్ల మల్లయ్య**

**టేకుమట్ల సెప్టెంబర్ 16 (జనంసాక్షి) :** టేకుమట్ల మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువ సంఘం (1033/77) కరపత్రాలు ఆవిష్కరించారు. జయశంకర్ జిల్లా టేకుమట్ల మండల కేంద్రం లోని అంబేద్కర్ విగ్రహం వద్ద భూపాలపల్లి నియోజకవర్గ కన్వీనర్ అరకొండ రాజయ్య అధ్యక్షతన కరపత్రాలు ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శి పుల్ల మల్లయ్య హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం ఆవిర్భావ దినోత్సవాన్ని ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధిలో ఈ నెల 21న హనుమకొండ లో 26న జయశంకర్ భూపాలపల్లి జిల్లా లో జరిగే 49 వ ఆవిర్భావ దినోత్సవాలను జిల్లాలోని గ్రామ, మండల, జిల్లా, రాష్ట్ర శాఖ ప్రతినిధులు హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈకార్య క్రమంలో అంబేద్కర్ యువజన సంఘం నాయకులు గడ్డం సదానందం అరకొండ రాకేష్ సిపిఐ ఎంఎల్ మండల ప్రధాన కార్యదర్శి ఆకునూరి జగన్ ఆకునూరి సమ్మయ్య నాయకులు అంబేద్కర్ వాదులు తదితరులు పాల్గొన్నారు .